


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 119 | శనివారం 27 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 119 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 27 SATURDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00


## టిడిపి బలోపేతానికి ఎమ్మెల్యే విశేష కృషి: అల్లం గోపి



(బాపట్ల), డిసెంబర్ 23:

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి విశేష క ృషి చేస్తున్నారని బాపట్ల పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు అల్లం గోపాలక ృష? కొనియాడారు . శుక్రవారం బాపట్ల పట్టణానికి చెందిన అల్లం గోపి ను బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమించేందుకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ క ృషి చేశారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణంలోని బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజును మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అల్లం గోపి ఎమ్మెల్యే నరేంద్ర వర్మను దుశ్శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గూడపాటి ఆంధ్రయ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల ప్రమాదాలను అధికారులు పూర్తిస్థాయిలో అరికట్టాలి.... కలెక్టర్

**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 26**

రహదారుల ప్రమాదాలను అధికారులు పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. రహదారుల భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. రహదారుల భద్రతా చర్యలు లేకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదాలు తరచూ నమోదయ్యే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి తక్షణమే సహాయక చర్యలు ప్రారంభించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విరివిగా నిర్వహించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురైతే బాధిత కుటుంబాల పరిస్థితి ఎలా ఉంటుందో గుర్తించాలన్నారు. 25 శాతంగా ప్రమాదాలు నివారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి అధికారులు పనిచేయాలన్నారు. 2025వ సంవత్సరంలో 514 రోడ్డు ప్రమాదాలు బాపట్ల జిల్లాలో నమోదు అయ్యాయన్నారు. అత్యధికంగా రాత్రి ఆరు నుంచి 9 గంటల వరకు జరుగుతున్నాయన్నారు. ఆ ప్రమాదాలలో 263 మంది మ ృతి చెందితే, 469 మంది క్షతగాత్రులయ్యారని తెలిపారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోతుంటే ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. గత ఏడాదితో పోలిస్తే 11 శాతం రహదారి ప్రమాదాలు పెరగడంపై ఆరా తీశారు. నివారణ చర్యలలో జాప్యం ఉండరాదన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఆ ప్రాంతాలను పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు, జాతీయ రహదారుల ఇంజినీర్లు, శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. జాతీయ రహదారుల వద్ద 15 బ్లాక్ స్పాట్స్, ఇతర రహదారులపై 84బ్లాక్ స్పాట్స్ గుర్తించగా రహదారి భద్రత చర్యలు నిరంతరం చేపట్టాలన్నారు. ప్రతి వాహనానికి రిఫ్లెక్టర్ స్టిక్కర్లు వేయించాలన్నారు. ఆ ప్రాంతాలలో నెల రోజుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు రహదారుల భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలను జాతీయ రహదారిపైకి అనుమతించరాదన్నారు. జాతీయ రహదారులకు సంబంధించిన వాహనాలను పోలీసుల పర్యవేక్షణలో ఉంచాలన్నారు. రహదారుల ప్రమాదాల నివారణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. ముఖ్యంగా రాత్రి 12 నుంచి తెల్లవారుజాము 4 గంటల వరకు ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 89 ప్రమాదాలు నమోదు కాగా, బాపట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 50 కేసులు నమోదయాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇప్పటికే రూ.1.66 కోట్లు మేర వాహన చోదకులకు జరిమానాలు విధించామని వివరించారు. అత్యధికంగా రాత్రి ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు రహదారుల ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆ సమయాల్లోనే 136 కేసులు నమోదయాయని వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాలలో మ ృతి చెందిన వారి కుటుంబాలకు ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం జరుగుతుందని కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పోలీసుల పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. రహదారుల భద్రత కొరకు జిల్లా వ్యాప్తంగా తొమ్మిది ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేశామన్నారు. వీరంతా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో లు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, ఆర్ అండ్ బి డిఈ అరుణకుమారి, డీఎస్పీలు, జాతీయ రహదారుల అధికారులు అనిల్ కుమార్ రెడ్డి, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

### విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే పోలీసు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 26:**

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, లేనిపక్షంలో పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనకాడబోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ శుక్రవారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, రైటర్ గది, కంప్యూటర్ రూమ్, వివిధ కేసులలో సీజ్ చేయబడిన ప్రాపర్టీని భద్రపరిచే గది, ఉమెన్ హెల్ప్ డెస్క్ తదితర విభాగాలను పరిశీలించారు. అత్యవసర నంబర్లకు వచ్చిన కాల్స్‌కు పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారో, కాల్ వచ్చిన తరువాత ఎంత సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కారానికి క ృషి చేస్తున్నారో వివరంగా ఆరా తీశారు.పోలీసు సిబ్బంది జవాబుదారీతనంతో వ్యవహరించి, అత్యవసర కాల్స్‌కు వేగంగా స్పందించాలని, అత్యవసర కాల్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఉమెన్ హెల్ప్ డెస్క్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలు, వాటిని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి విధుల నిర్వహణపై ఆరా తీశారు. మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి, మహిళా సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని, గంజాయి లేదా ఇతర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించిన సమాచారం స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియజేయాలన్నారు.చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని, వారు ఎవరిని కలుస్తున్నారు, తిరిగి నేరాలకు పాల్పడే అవకాశం ఉందా అనే అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు మరలా నేరాలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించాల్సిన బాధ్యత స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలదేనని తెలిపారు. స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు సిబ్బంది తరచుగా తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని సూచించారు. గ్రామ సందర్శన, పల్లె నిద్ర, విజిబుల్ పోలీసింగ్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్‌ను కట్టుదిట్టంగా అమలు చేస్తే నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు విస్త ృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, హెల్మెట్, ఓవర్ స్పీడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి అంశాలపై నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేస్తే రోడ్డు ప్రమాదాలతో పాటు నేరాలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు.తరచుగా నేరాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై పీడీ యాక్ట్ ప్రయోగించి జిల్లా బహిష్కరణ చర్యలు కూడా చేపడతామని హెచ్చరించారు. బాపట్ల జిల్లాలో రౌడీ కార్యకలాపాలను పూర్తిస్థాయిలో కట్టడి చేయడమే మా యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకువచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమైన ఓవర్ స్పీడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌ను నియంత్రించే ందుకు నిరంతర ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటికే ఓపెన్ డ్రింకింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబంధించి 11 వేలకుపైగా కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. హైవే పరిసర గ్రామాల్లో హెల్మెట్ లేకుండా రోడ్డు మీదకు వస్తే ఎదురయ్యే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా స్వఛ్ఛంద సంస్థల సహకారంతో వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు అధికంగా ఉన్న నేపథ్యంలో, వాటికి ఎటువంటి ఖర్చు లేకుండా రేడియం స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ జి. నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, ఎస్‌ఐ ఎం. శ్రీనివాసులు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ అన్‌ఫిట్ ఆర్టీసీ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ)లో పనిచేస్తూ వైద్యపరమైన కారణాలతో అనర్హులుగా (మెడికల్ అన్‌ఫిట్) తేలిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. అలాంటి వారికి ఇతర ప్రభుత్వ శాఖల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత, అంటే 2020 జనవరి 1 నుంచి మెడికల్ అన్‌ఫిట్‌గా నిర్ధారణ అయిన ఉద్యోగులందరికీ ఈ నిర్ణయం వర్తిస్తుంది. అనారోగ్య కారణాలతో ఉపాధి కోల్పోయిన అనేక మంది ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఈ ఉత్తర్వుల వల్ల గణనీయమైన భరోసా లభించనుంది.గతంలో ఆర్టీసీలో ఉండగా మెడికల్ అన్‌ఫిట్‌గా తేలితే ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చేది. అయితే, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన నేపథ్యంలో, వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి, వారి అర్హతలకు అనుగుణంగా ఇతర శాఖల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ తాజా చర్యతో బాధిత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత లభించనుంది. ఈ నిర్ణయంపై ఆర్టీసీ ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.దీనిపై ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. ఏపీఎస్‌ఆర్టీసీ నుంచి ప్రభుత్వ సేవల్లోకి జనవరి 2020 లో విలీనం అయిన ఉద్యోగులు, వైద్యపరంగా విధులకు అనర్హులుగా ప్రకటించబడిన ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి తగిన చర్యలు ప్రారంభిం చిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వికలాంగుల హక్కుల చట్టం%-%2016 ప్రకారం అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రాధాన్యత క్రమంలో ప్రత్యామ్నాయ ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. అవసరమైన మేరకు జిల్లా కలెక్టర్ల సహకారంతో ఇతర ప్రభుత్వ శాఖల్లో కూడా ప్రత్యామ్నాయ ఉద్యోగాల్లో నియామక అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని వివరించారు. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆమోదించిన జాబితాలోకి రాని వైద్య కారణాల వలన అనర్హులైన ఉద్యోగులకు, ఆర్టీసీ లో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం మానిటరీ కాంపెన్సేషన్ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల సానుకూలత ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎవరూ నష్టపోకుండా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగుల జీవన భద్రత, వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు




## ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీ వాయు కాలుష్య ంపై వివిధ సంస్థలు, రాజకీయ నాయకులతో పాటు సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పందిం చింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సంబంధిత సంస్థలు దీనికి పరిష్కారం కనుగొ ంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.దేశ రాజధానిని పీడిస్తున్న ఈ సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ప్రయోజనా లు కలిగించే విధానాల కంటే దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. గోవాలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ సూర్యకాంత్ మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీ వాయు కాలుష్యంపై పర్యావరణ సంస్థలు, నిపుణులు సమర్థవంతంగా పరిష్కారం కనుగొంటారని అభిప్రాయపడ్డారు .ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం హానికర పొగమంచు ఢిల్లీలోని అనేక ప్రాంతాలను కమ్మేసింది. దీంతో దృశ్య నాణ్యత కూడా బాగా పడిపోయింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉండటంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-4 కింద ఆంక్షల అమలును కొనసాగిస్తున్నారు. ఢిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) గురువారం ఉదయం 220గా నమోదైంది. ఓ సమయంలో 310గా కూడా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పర్యాటక రంగం అభివృద్ధికి రహదారులు అనుసంధానించాలి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23:**
పర్యాటక రంగం అభివృద్ధికి తీర ప్రాంతంలోని రహదారులను జాతీయ రహదారికి అనుసంధానించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పర్యాటక రంగం అభివ ృద్ధి ప్రణాళికలో భాగంగా బాపట్ల, చీరాల, వేటపాలెం మండలాలలోని పొట్టి సుబ్బయ్య పాలెం, వాడరేవు, పాండురంగాపురం తదితర గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. తీర ప్రాంతాలలో ఒక కిలోమీటర్ మేర ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పట్టా భూములపై స్పష్టమైన వివరాలు నివేదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అందుకు సంబంధించిన మ్యాప్ లు సిద్ధం చేయాలన్నారు. 167 ఏ జాతీయ రహదారికి అన్ని రహదారులను అనుసంధానించడం ద్వారా పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న ఆర్ అండ్ బి రహదారులు, పంచాయితీ రాజ్ రహదారులు, ప్రభుత్వ అతిథి గ ృహాలు, బీచ్ ల వద్ద ప్రభుత్వ భూముల వివరాలను ఇవ్వాలన్నారు. మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. పొట్టి సుబ్బయ్య పాలెం నుంచి వాడరేవు వరకు ఒక క్లస్టర్ గాను, వాడరేవు నుంచి పాండురంగాపురం వరకు రెండో క్లస్టర్ గా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. హైదరాబాద్ సిటీ నుంచి ప్రజలు అత్యధికంగా బాపట్ల జిల్లాలోని బీచ్ లకు పర్యాటకులు అధికంగా వస్తున్నారని సర్వేలో తేలిందన్నారు. ఈ క్రమంలో రహదారులను మరింత అభివ ృద్ధి చేస్తే పర్యాటక ప్రాంతంగా బాపట్ల జిల్లా దిన దినాభివ ృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, ఆర్ అండ్ బి డి అరుణకుమారి, పి ఆర్ డిఈ రాజన్ బాబు, తహసిల్దార్లు, ఇంజినీర్లు, సర్వేయర్లు, తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహించరాదు

**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23 :**
ప్రజా సమస్యపై నిరంతరం పోరాడుతూ ,పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ. బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నియోజకవర్గంలోని అధికారులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశించారు. పార్టీ ఏదైనా కానీ ప్రజల సమస్య పరిష్కరించడమే నా లక్ష్యం అంటున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఎవరు కూడా అలసత్వం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం తహసిల్దారులు షేక్ సలీమా, షాకీర్ బాషా, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, బాపట్ల ఎంపీడీవో బి.బాబురావు, బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పమిడి



భాస్కరరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాక్స్ లంగడి పోటీలకు హై-వెండ్ విద్యార్థులు ఎంపిక



**రాయల్ జర్నలిజం (కర్లపాలెం), డిసెంబర్ 26 :**
కర్లపాలెం లోని హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు ఈ నెల 21, 22 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరుపున బాక్స్ లంగడి పోటీల్లో పాల్గొని హై-వెండ్ విద్యార్థులు విశేష ప్రతిభను కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని డైరెక్టర్ పెద్దమల్లు చాందిని తెలిపారు. దీనిలో భాగంగా హైవెండ్ విద్యారులు పి సాయి హర్ష వర్ధన్, ఎస్ చరణ్ కుమార్ రెడ్డి, కె అభినవ్ రెడ్డి, చుండూరు శర్వాణి, పి మంజూర్ ఖాన్, పి వెంకట సాయి, షేక్ అఉఫిది, ఏ చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్ నితీష్ లు ఎంపికయ్యారు. వీరు వచ్చే నెల 16, 17, 18 తేదీలలో జరిగే జాతీయ స్థాయి బాక్స్ లంగడి పోటీలలో మహారాష్ట్రలోని షిరిడిలోజరిగే పోటీలలో పాల్గొననున్నారు. వీరిని వ్యాయామ ఉపాధ్యాయులు వీర శేఖర్ ను పాఠశాల ప్రాంగణం లో శుక్రవారం హైవెండ్ స్కూల్ చైర్మన్ పెద్దమల్లు ఉదయచంద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు. సాయి మహేంద్ర బాబు, డైరెక్టర్స్ చాందిని, వెంకట జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23:**
జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిగా డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లో కలిసి మొక్కను అందించారు. అనంతరం సంబంధితశాఖ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# జిల్లా అభివృద్ధి కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 26:**
జిల్లా అభివ ృద్ధి కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్టీలు, దివ్యాంగుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అక్కడికక్కడే వాటికి ఆయన పరిష్కార మార్గం చూపారు. దివ్యాంగులు, ఎస్టీలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తమ వంతు సహాయం అందించాలని కలెక్టర్ కోరారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని సూచించారు. దివ్యాంగులు, ఎస్టీల హక్కులను గౌరవించాలన్నారు. మనం చేయగలిగినంత మేరకు సహాయం అందించాలన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆయా శాఖలకు జిల్లా అధికారులు లేకపోవడం ఏమిటన్నారు. అన్ని శాఖలలో జిల్లా అధికారి పోస్ట్ కేటాయింపులు జరిగాయా, అవి ఖాళీగా ఉన్నాయా, పొరుగు జిల్లాల వారు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్నారా వంటి వివరాలపై అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. ఆయా శాఖలలో పనిచేస్తున్న అధికారుల హోదాలను వివరిస్తూ స్పష్టమైన సమగ్రమైన నివేదిక పంపాలన్నారు. ఏదైనా శాఖలకు జిల్లా అధికారి పోస్టు బాపట్లకు కేటాయింపులు జరగకపోతే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 26:**
మత్తు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు నియంత్రణకు అధికారులు చిత్తశుద్ధితో సంయుక్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మత్తు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, నియంత్రణపై జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం జరిగింది. గంజాయి ఉత్పత్తుల నియంత్రణ, మహిళలపై నేరాల నియంత్రణలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదో స్థానంలో నిలిచిందని కలెక్టర్ చెప్పారు. ఈ విషయంపై ఇటీవల కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి బాపట్ల జిల్లా ఎస్పీ ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. మూడో స్థానంలో రావడానికి అధికారులు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల భారిన యువత పడకుండా తప్పించగలిగామన్నారు. గుర్తించిన 71 ప్రాంతాలలో చిల్లచెట్ల తొలగింపు, సీసీ కెమెరాలు ఏర్పాటు, వినియోగంలో లేని భవనాలపై నిఘా ఉంచాలన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణపై పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. గంజాయి వినియోగించే 71 ప్రాంతాలను పోలీసులు గుర్తించారన్నారు. ఈగల్ టీం సమర్థంగా పనిచేస్తుందన్నారు. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు నియంత్రణపై చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. గంజాయి ఉత్పత్తులు పూర్తిగా అరికట్టామన్నారు. ఒడిస్సా ప్రాంతం నుంచి గంజాయి దిగుమతి సైతం అరికట్టామన్నారు. ఆ రాష్ట్రం నుంచి పనులపై జిల్లాకు వచ్చిన కూలీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో లు, డీఎస్పీలు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతికి 12 కోట్లు : బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడి



**రాయల్ జర్నలిజం ( బాపట్ల), డిసెంబర్ 26:**
పల్లె ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.వాటి పరిపుష్టి కోసం అవసరమైన ప్రణాళిక రూపొందిస్తోంది. బాపట్ల నియోజకవర్గంలోని గ్రామపంచాయతీల్లో మౌలిక వసతుల రూపకల్పన కోసం 12 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఆయా నిధులతో పంచాయతీల్లో అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా అధికారులు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈనెల 27వ తేదీన నియోజకవర్గంలోని పలు గ్రామ పంచాయితీల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఆధునీకీకరణ వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలతోపాటు, అత్యవసరంగా పంచాయతీల్లో చేపట్టే పనులకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే పలు పంచాయతీల్లో చేపట్టే అభివ ృద్ధి పనుల వివరాల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. అత్యవసర పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా ఈ నిధులు వెచ్చించాలని నిర?యించారు.ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద విడుదలైన నిధులతో గ్రామ సీమల అభివ ృద్ధికి ఒక మంచి అవకాశం ఏర్పడిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం, మండలాల్లో ఒక పండుగ వాతావరణంలో పల్లె సీమల అభివ ృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రజా అవసరాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఆయా నిధులను వెచ్చిస్తామని వివరించారు. గ్రామాల అభివ ృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న క ృషి ప్రశంసనీయమని అన్నారు. పంచాయతీల్లో అపరిష్క ృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఈ నిధుల వినియోగం ద్వారా ఒక మహర్దశ కలగబోతుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ క ృతజ్ఞతలు

# ఘనంగా వీర్ బాల దివాస్ ఉత్సవం

**రాయల్ జర్నలిజం (పర్చూరు), డిసెంబర్ 26:**
మండల కేంద్రమైన పర్చూరు లోని జడ్పీ స్కూల్లో వీర్ బాల దివాస్ ఉత్సవాన్ని శుక్రవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పథక సంచాలకులు సమగ్ర శిక్ష, అమరావతి వారి ఆదేశాల మేరకు ఉత్సవాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ 26న ప్రతి సంవత్సరం భారతదేశంలో, ముఖ్యంగా సిక్కులు వీర్ బాల్ దివస్ జరుపుకుంటారు. సిక్కు గురువులలో చివరి మరియు పదవ గురువు, గురు గోవింద్ సింగ్ జీ యొక్క నలుగురు కుమారుల వీరమరణానికి నివాళిగా, వారి ధైర్యాన్ని, త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పెద్ద కుమారుడు, రెండవ కుమారుడు చమ్‌కౌర్ యుద్ధంలో అమరులయ్యారు, చిన్నవారు ఇద్దరు ఇస్లాం



మతం స్వీకరించడానికి నిరాకరించి, మొఘల్ గవర్నర్ చేత గోడలో సజీవ సమాధి చేయబడ్డారు. వారి త్యాగం న్యాయం, ధర్మం కోసం నిలబడేందుకు తరతరాలకు స్ఫూర్తినిస్తాయి. వారి వీరమరణానికి గుర్తుగా, భారత ప్రభుత్వం డిసెంబర్ 26ను వీర్ బాల్ దివాస్ గా ప్రకటించింది. 2022 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రారంభమైంది. వారి త్యాగాన్ని స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తారు. ఈ వీరమరణం సిక్కు చరిత్రలో అత్యంత పవిత్రమైన మరియు విషాదకరమైన సంఘటనలలో ఒకటిగా పరిగణించబడుతుంది, ఇది తరతరాలుగా ధైర్యానికి మతపరమైన గౌరవానికి చిహ్నంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్, సమగ్రశిక్షా, బాపట్ల వారు ముఖ్య అతిధి గా వి.సత్యసాగర్ పాల్గొన్నారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వై. వి. సుబ్బారావు,మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నాగమణి ఉపాధ్యాయులు సి ఆర్ ఎం టి లు ఉమామహేశ్వర రావు, సాయి విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగా ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేస్తా

**కొవ్వూరు**స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వంగవీటి ఆశ కిరణ్ అన్నారు కొవ్వూరు మండలం కాపవరం దొమ్మేరు కొవ్వూరు పట్టణంలో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహాలకు రంగా 37వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రంగ కుమార్తె వంగవీటి ఆశ కిరణ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమెకు కాపవరంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అమర్జహ బేగ్ మహమ్మద్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి పలు విషయాలు చర్చించారుఅనంతరం ఆమె మాట్లాడుతూ రాధా రంగా మిత్రమండలిని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసేందుకు పర్యటిస్తున్నను.ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదు, ఏ రాజకీయ పార్టీలోనూ చేరే ఉద్దేశం లేదు అనిసోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలన్నీ కల్పితాలే..కాపులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నా..రంగా పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారు.రంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారుఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దొడ్డ సారథి, బోడపాటి ముత్యాలరావు, అడ్డగర్ల వీరస్వామి, నాగళ్లపాటి శ్రీనివాస్, దేగల రాము ఆవుల వాసు, కోయిల భాస్కర్ ఎర్రంశెట్టి తిలక్, అడ్డూరి సుబ్బారావు మురకొండ శ్రీనివాస్ జొన్నల రాంబాబు గూడుపు ప్రసాద్ ఎర్రగోపాల శ్రీను కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా కాపు ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా వంగవీటి మోహనరంగా, 37వ వర్ధంతి



విజయవాడ సెంట్రల్ డిసెంబర్ 26 సన్ న్యూస్:- సెంట్రల్ నియోజకవర్గం లో శుక్రవారం అల్ ఇండియా కాపు ఫెడరేషన్ ఆధ్వర్యంలో పేదల పాలిట పెన్నిది బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బెజవాడ బెబ్బులి కీర్తి శేషుల స్వర్గీయ వంగవీటి మోహనరంగా, 37వ వర్ధంతి కార్యక్రమం, రెండు వేల మందికి అన్నదానం, 250 మందికి చీరలు పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమా మహేశ్వరరావు, పాల్గొని రంగా, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బోండా ఉమా, మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా, అనుచరుడుగా ఆయనతో పాటు తిరిగిన అనుభవాలు గుర్తు చేసుకున్నారు. రంగా, ఆశయాలను ముందుకు తీసుకు వెళు న్నామని చెప్పి, ప్రతి సంవత్సరం ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ ఆలా తారక రామారావు, పేదలకు అన్నదానం చీరలు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, విజయవాడ కార్పొరేషన్ టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబ శివరావు, నాగ వంశం చైర్ పర్సన్ ఏరుబోతు రమణారావు, 58వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మల్లంపాటి రవికుమార్, కొనుము రాణి, రజని, రాజ్య లక్ష్మి, హరిణిక, పాల్గొన్నారు...

# పేదల పక్షపాతి వంగవీటి రంగా కి ఘన నివాళి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 26**

పేదల పక్షపాతి, స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకుని బాపట్ల పట్టణంలో శుక్రవారం ఘనంగా స్మరణ కార్యక్రమాలు నిర్వహించారు. భీమావారిపాలెంలో ఉన్నటువంటి వంగవీటి మోహన రంగా, విగ్రహానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి రంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, వంగవీటి రంగా విజయవాడ రాజకీయాల్లోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పేద ప్రజల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. రంగా పిలుపునిస్తే వేలాది మంది ప్రజలు తరలి వచ్చేవారు. అటువంటి అచంచలమైన ప్రజాధారణ పొందిన నాయకులు రాజకీయాల్లో అరుదు ఉంటారని. నేటి యువత రంగా పోరాట పటిమను, పేదల పట్ల ఆయనకున్న నిబద్ధతను సూర్తిగా తీసుకోవాలి. బాపట్ల నియోజకవర్గంలో కూడా రంగా ఆశయాలకు అనుగుణంగా బలహీన వర్గాల అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన గొప్ప నాయకుడు వంగవీటి రంగా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరివాడిగా నిలిచిన ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. రంగా ఆశయ సాధనలో భాగస్వాములై పేదలకు అండగా నిలవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ, వంగవీటి రంగా సూర్తితోనే తాము సేవా మార్గంలో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రంగా వర్ధంతి కేవలం నివాళులకు పరిమితం కాకుండా, ఆయన ఆశయమైన సామాజిక సేవను కొనసాగించాలనే ఉద్దేశంతో అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు సహాయం చేయడం, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం తమ లక్ష్యమని, వంగవీటి మోహన రంగా వారసత్వాన్ని సేవా కార్యక్రమాల రూపంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, జనసేన నాయకులు, తూర్పు సత్రం చైర్మన్ తులసీ కుమారి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజధానిని ఢిల్లీ నుంచి బెంగళూరుకు మార్చాలి..!

## యువతి చెప్పిన 3 కారణాలు - నెట్టింట హాట్ డిబేట్



హైదరాబాద్:

దేశ రాజధానిని ఢిల్లీ నుంచి బెంగళూరుకు మార్చాలన్న ఓ యువతి వ్యాఖ్యలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. ఢిల్లీకి చెందిన ఓ యువతి చేసిన ఈ ప్రతిపాదన సోషల్ మీడియాలో వైరల్గా మారడంతో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయి డిబేట్కు తెరలేపారు. కొందరు ఆమె అభిప్రాయానికి మద్దతు తెలుపుతుండగా, మరికొందరు మాత్రం తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.ఢిల్లీ లో పుట్టి పెరిగిన సిమృద్ధి మఖిజా ప్రస్తుతం ఉద్యోగరీత్యా బెంగళూరులో నివసిస్తోంది. ఇటీవల రెండు నెలల తర్వాత తల్లిదండ్రులను కలవడానికి ఢిల్లీకి వెళ్లిన ఆమెకు అక్కడి పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగించాయని చెప్పింది. ఈ క్రమంలో ఆమె ఒక వీడియో విడుదల చేస్తూ, భారతదేశ రాజధానిగా ఢిల్లీ కాకుండా బెంగళూరును ఎందుకు ప్రకటించకూడదని ప్రశ్నించింది. ఇది సరదాగా చెప్పిన మాటలు కాదని, గంభీరంగా ఆలోచించి వ్యక్తపరిచిన అభిప్రాయమని ఆమె స్పష్టం చేసింది.ఢిల్లీ నగరం కాలుష్యంతో నిండిపోయి గ్యాస్ చాంబర్లా మారిందని సిమృద్ధి తీవ్రంగా విమర్శించింది. శ్వాస తీసుకోవడమే కష్టంగా మారిందని పేర్కొంటూ, బెంగళూరులో గాలి నాణ్యత చాలా మెరుగ్గా ఉందని, అక్కడ స్వచ్ఛమైన వాతావరణం తనకు ఎంతో నచ్చిందని చెప్పింది.అలాగే మహిళల భద్రత అంశంపైనా ఆమె కీలక వ్యాఖ్యలు చేసింది. రాత్రి 10 గంటల సమయంలో కూడా బెంగళూరు వీధుల్లో తాను ఒంటరిగా నడవగలనని, అక్కడ భద్రతపై భయం లేదని పేర్కొంది. ఢిల్లీతో పోలిస్తే బెంగళూరు మహిళలకు మరింత సురక్షితమైన నగరమని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక జీవన వాతావరణం విషయానికొస్తే, బెంగళూరు నగరం పాదచారులకు అనుకూలంగా ఉండటంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని ఆమె తెలిపింది. ట్రాఫిక్, కాలుష్యం, భద్రత వంటి అంశాల్లో బెంగళూరు ఢిల్లీ కంటే మెరుగ్గా ఉందని ఆమె వ్యాఖ్యానించింది.ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. సమస్యలను పరిష్కరించకుండా రాజధానిని మార్చాలని చెప్పడం సరైంది కాదని కొందరు విమర్శిస్తుండగా, ఢిల్లీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె మాటలు స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని మరికొందరు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు.మొత్తానికి, సిమృద్ధి మఖిజా వ్యాఖ్యలు దేశంలో నగరాల జీవన ప్రమాణాలు, కాలుష్యం, మహిళల భద్రత వంటి కీలక అంశాలపై మరోసారి పెద్ద చర్చకు దారితీశాయి.

# “వా.. ఏం ఆ రాజసం!”

## శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో స్విమ్మింగ్ చేస్తూ దర్శనమిచ్చిన పెద్దపులి



హైదరాబాద్:

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో సంచలన సంఘటన వెలుగు చూసింది. శ్రీశైలం ప్రాజెక్ట్ బ్యాక్వాటర్లో ఒక పెద్దపులి అలవోకగా ఈదుతూ వెళ్లడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారి నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. నీటిలో రాజసం ఉట్టిపడేలా ఈదుతున్న పెద్దపులి దృశ్యాలు చూసినవారు “ఔరా” అనకుండా ఉండలేకపోతున్నారు.శ్రీశైలం ప్రాజెక్ట్ బ్యాక్వాటర్ ప్రాంతంలో, ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి తెలంగాణ రాష్ట్రానికి చేరుకోవాలంటే కృష్ణా నదిలో సుమారు రెండు కిలోమీటర్ల మేర నీటిమార్గం ఉంటుంది. సాధారణంగా ఈ మార్గంలో స్థానికులు, మత్స్యకారులు తరచూ పడవల ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఇదే మార్గంలో పెద్దపులులు కూడా నిర్భయంగా ఈదుకుంటూ రాష్ట్రాల మధ్య సంచరిస్తుండటం భద్రతాపరమైన ఆందోళనలను కలిగిస్తోంది.నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి అమ్రాబాద్ అభయారణ్యానికి పెద్దపులులు జలమార్గం ద్వారా సులభంగా రాకపోకలు చేస్తుండటం గమనార్హం. వారం రోజుల క్రితం ఆత్మకూరు డివిజన్‌లోని సంగమేశ్వరం సమీపంలో ‘టీ-65’గా గుర్తించిన ఒక పులి కృష్ణా నదిలో ఈదుతూ అమ్రాబాద్ వైపు వెళ్లిన ఘటన కూడా ఇదే విషయాన్ని నిర్ధారిస్తోంది. ప్రస్తుతం అదే వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం పొందుతోంది.అయితే తాజా ఘటనలో పులి నేరుగా అడవిలోకి వెళ్లకుండా కొల్లాపూర్ మండల పరిధిలోని పంట పొలాల్లో సంచరిస్తున్నట్లు పాదముద్రల ఆధారంగా అటవీ శాఖ అధికారులు గుర్తించారు. దీంతో స్థానిక రైతులు, మత్స్యకారులు, గ్రామస్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.పులి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావ్ వెల్లడించారు. పెద్దపులి సురక్షితంగా తిరిగి అడవిలోకి చేరే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు అనవసరంగా భయాందోళనకు గురికాకుండా, అటవీ శాఖ సూచనలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జమ్మికుంటలో భక్తిశ్రద్ధల మధ్య పంబ ఆరట్టు ఉత్సవం



హైదరాబాద్:

జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన పంబ ఆరట్టు ఉత్సవం భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహానికి ప్రతీకగా నిలిచింది. సాయంత్రం వేళ ఆలయం నుంచి ప్రారంభమైన స్వామివారి శోభాయాత్రకు పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొంది. “స్వామియే శరణం అయ్యప్ప” నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగగా, కేరళ సంప్రదాయ వాయిద్యాల నాదంతో శోభా యాత్ర మరింత ఆకర్షణీయంగా సాగింది. వ్రతధారులు, గురుస్వా ములు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవానికి విశేషమైన శోభను చేకూర్చా రు.శోభాయాత్ర అనంతరం పవిత్ర జలాశయం వద్ద స్వామివా రికి పంబ ఆరట్టు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంప్రదాయ రీతుల్లో చక్రస్నానం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు తమ వ్రతాల పరమార్థాన్ని గుర్తు చేసుకుంటూ ఆధ్యాత్మిక భావోద్వేగంతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్వామి సేవకులు సక్రమ ఏర్పాట్లు చేయడంతో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉత్సవం విజయవంతంగా ముగిసింది. మొత్తం మీద జమ్మికుంటలో జరిగిన పంబ ఆరట్టు ఉత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక శాంతిని నింపి, సంప్రదాయాల విలువను మరోసారి చాటిచెప్పింది.

# ఇదే లాస్ట్ ఛాన్స్..!

## అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాల ఖాళీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్:

రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ అద్దె భవనాల్లో కొనసాగకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో పనిచేస్తున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తక్షణమే ఖాళీ చేసి, ప్రభుత్వ భవనాలకు తరలించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.ఈ నెల 23న రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రైజింగ్%-%2047 విజన్‌కు అనుగుణంగా పాలన మరింత సమర్థవంతంగా సాగాలని సూచించారు. ఈ క్రమంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, ఖర్చుల నియంత్రణ అంశాలపై ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రైవేట్ అద్దె భవనాల్లో కార్యాలయాలను కొనసాగిస్తూ భారీగా అద్దెలు చెల్లించడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. అద్దె భవనాల్లో ఉన్న అన్ని కార్యాలయాలను వెంటనే ఖాళీ చేయాలని, ఇందుకు ఈరోజు వరకు డెడ్‌లైన్ విధించినట్లు తెలిపారు.అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాలకు కార్యాలయాలను మార్చడం ద్వారా ప్రతి ఏడాది ప్రభుత్వానికి సుమారు రూ. 650 కోట్ల వరకు ఆదా అవుతుందని సీఎం వెల్లడించారు. గత 12 సంవత్సరాల్లో ప్రభుత్వ కార్యాలయాల అద్దెల కోసం సుమారు రూ. 7,800 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం కూడా అద్దెల రూపంలో ఏటా రూ. 650 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతున్నట్లు వివరించారు.పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసినప్పటికీ, శాశ్వత కార్యాలయ భవనాల నిర్మాణం ఆలస్యం కావడంతో హైదరాబాద్‌లోని అధిక అద్దె ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ అద్దె భవనాల్లోనే కార్యాలయాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నా కూడా, కార్యాలయాలను అక్కడికి తరలించకుండా అద్దె భవనాల్లో కొనసాగించడం సమంజసం కాదని సీఎం స్పష్టం చేశారు.అద్దె ఖర్చుల ద్వారా ఆదా అయ్యే నిధులను ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవచ్చని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఆస్తులపై సమగ్ర జాబితా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా కార్యాలయాల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో కొత్త కార్యాలయ భవనాల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. అలాగే హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వం ఖాళీ చేసి వెళ్లిన అనేక కార్యాలయ భవనాలు 2019 నుంచి వినియోగంలో లేకుండా ఖాళీగానే ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. అద్దె ఖర్చుల వల్ల ప్రభుత్వంపై తీవ్ర ఆర్థిక భారం పడుతున్నప్పటికీ, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఆస్తులను సమర్థవంతంగా ఎందుకు వినియోగించుకోవడం లేదని అధికారులను సీఎం ప్రశ్నించారు. ప్రజాధనం వృథా కాకుండా కాపాడేందుకు తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఆయన కఠిన ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీకి కేంద్రం శుభవార్త.. కేంద్రమంత్రి లేఖ, ఇది వైసీపీకి ఊహించని ట్విస్ట్!



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం శుభవార్త అందించింది. వైద్య కళాశాలలు, ఆరోగ్య సేవల రంగంలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులకు కేంద్రం చేయూతనిస్తోంది. మూలధన వ్యయంలో 30-40%, నిర్వహణ వ్యయంలో 25% గ్రాంట్‌గా ఇవ్వనుంది. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద రూ.2వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ విధానం ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.ఏపీకి కేంద్రం తీపికబురు చెప్పింది.. మెడికల్ కాలేజీలు, ఆరోగ్య సేవల రంగంలో పీపీపీ (ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం) ప్రాజెక్టులకు చేయూతనిస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, వైద్యరంగంలో పీపీపీ విధానం ప్రాధాన్యాన్ని, కేంద్రం అమలుచేస్తున్న పథకాలను వివరిస్తూ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టే మెడికల్ కాలేజీలు, ఆరోగ్య సేవల ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. మూలధన వ్యయంలో 30 నుంచి 40 శాతం వరకు, నిర్వహణ వ్యయంలో 25 శాతం వరకు గ్రాంటుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం, ఇప్పటికే ఉన్న కాలేజీలను ఆధునికీకరించడం వంటి ఆరోగ్య రంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేస్తోంది.కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) అనే పథకం కింద నిధులు సమకూరుస్తోంది. ఈ పథకం కింద, ఈ ఏడాది అక్టోబరు నుంచి ఇప్పటివరకు రూ.2వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదించింది. ఈ పీపీపీ విధానాన్ని కేంద్రం ప్రోత్సహిస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ విధానాన్ని అందిపుచ్చుకుని, తమ రాష్ట్రాల్లో ఆరోగ్య రంగ అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. ఈ విధానం ద్వారా ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానం అమలుపై పోరాటం చేస్తున్న వేళ కేంద్రం క్లారిటీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.వైద్య, ఆరోగ్య రంగాల్లో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని (పీపీపీ) ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు పథకాలను అమలు చేస్తోంది. ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సబ్ స్కీం-1 కింద, మూలధన వ్యయంలో 80% గ్రాంట్‌గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 40% చొప్పున అందిస్తున్నాయి. అలాగే, మొదటి ఐదేళ్లపాటు నిర్వహణ వ్యయంలో 50% గ్రాంట్‌ను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 25% చొప్పున భరిస్తున్నాయి. ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఐఐపీడీఎఫ్) ద్వారా ప్రతి ప్రాజెక్టుకు రూ.5 కోట్ల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయి. ఈ నిధులను ప్రాజెక్టుల అభివృద్ధికి, సాంకేతిక సలహాలు అందించడానికి ఉపయోగిస్తారు. కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖలో పీపీపీ సెల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇలాంటి సెల్‌లను ఏర్పాటు చేసుకోవాలని, ఇవి పీపీపీ ప్రాజెక్టుల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించాలని కేంద్రం కోరింది. ఈ సెల్‌లు నోడల్ పాయింట్లుగా పనిచేస్తాయి.'దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పీపీపీ విధానంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కలిసి చేస్తున్నారు. దీనివల్ల ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయి, నాణ్యత పెరుగుతుంది. 2000 సంవత్సరం నుంచి ఈ విధానం దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, విద్యుత్, పట్టణ అభివృద్ధి వంటి అనేక రంగాల్లో పీపీపీ ద్వారా ఎన్నో పనులు జరిగాయి. ఇప్పుడు, ఈ పీపీపీ విధానాన్ని ఆరోగ్యం, విద్య వంటి ముఖ్యమైన సామాజిక రంగాల్లో కూడా అమలు చేయాలని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే, ఈ రంగాల్లో కూడా పీపీపీ వల్ల మంచి ఫలితాలు వస్తాయి. ఇటీవల ఆరోగ్య రంగంలో పీపీపీ విధానం వల్ల చాలా లాభం చేకూరింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పెద్ద ఆసుపత్రుల వరకు అన్ని చోట్లా మంచి మార్పులు వచ్చాయి. ఈ మార్పుల వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి' అని నడ్డా లేఖలో ప్రస్తావించారు.ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల కలయికతో ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని నడ్డా తన లేఖలో స్పష్టం చేశారు. సేవల్లో నాణ్యత పెరగడంతో పాటు, సృజనాత్మకతకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న సదుపాయాలను సమర్థంగా ఉపయోగించుకోవచ్చని, తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని నడ్డా వివరించారు. ఈ విధానం వల్ల ప్రాజెక్టుల స్థిరాభివృద్ధి సాధ్యమవుతుందని, జవాబుదారీతనం, పారదర్శకత పెరుగుతాయని నడ్డా తన లేఖలో ప్రధానంగా పేర్కొన్నారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు పండగే.. క్యూ లైన్‌లో నిలబడక్కర్లేదు, ఇకపై నో టెన్షన్



అమరావతి :తిరుమలలో శ్రీవారి లడ్డూ విక్రయ కేంద్రంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తనిఖీలు నిర్వహించారు. వైకుంఠ ద్వార దర్శనాలకు ఏర్పాట్లను పరిశీలించి, లడ్డూల నాణ్యత, రుచి, క్యూలైన్లలో వేచి ఉండే సమయం తగ్గించడంపై భక్తుల సంతృప్తిని తెలిపారు. లడ్డూల ఉత్పత్తిని పెంచి, కౌంటర్ల వద్ద త్వరితగతిన లడ్డూలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో, దర్శనాలకు సమయం పడుతోందని టీటీడీ తెలిపింది.తిరుమలలోని శ్రీవారి లడ్డూల విక్రయ కేంద్రంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి స్వయంగా కౌంటర్ వద్దకు వెళ్లి లడ్డూల జారీ విధానాన్ని, సిబ్బంది పనితీరు, లడ్డూ బరువును తనిఖీ చేశారు. అనంతరం లడ్డూ కౌంటర్ లోని కియోస్క్ యంత్రం వద్ద దర్శనం కాని భక్తులకు ఆధార్ నమోదు ద్వారా యూపీఐ చెల్లింపు చేసి లడ్డూలు పొందే విధానాన్ని పరిశీలించి భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత బూందీ పోటుకు వెళ్లి బూందీ తయారీని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఛైర్మన్ వెంట శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పోటు పేష్కార్ మునిరత్నం, ఇతర అధికారులు ఉన్నారు.'డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించడంలో భాగంగా లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేశాను. ప్రస్తుతం టీటీడీ రోజుకు 4 లక్షల లడ్డూలు, 8 వేల కళ్యాణోత్సవ లడ్డూలను భక్తులకు విక్రయిస్తోంది. వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా లడ్డూల కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాము. లడ్డూల నాణ్యత, రుచి, క్యూ లైన్లలో వేచి ఉండే సమయం తగ్గించడం వంటి సౌకర్యాలపై భక్తులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో లడ్డూల ఉత్పత్తిని పెంచి కౌంటర్ల దగ్గర త్వరితగతిన భక్తులు లడ్డూలు పొందే విధంగా ఏర్పాట్లు చేస్తాము' అన్నారు.ఇటు తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది.. బుధవారం నుంచి కొండపైకి భక్తులు క్యూ కట్టారు.. ఈ క్రమంలో స్వామివారి దర్శనానికి సమయం పడుతోంది. 'వారాంతపు సెలవులతో అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు క్యూలైన్లలోకి వచ్చారు. మొదట %టాణ% టోకెన్స్ జారీ పూర్తి కావడంతో భక్తులు ఒక్కసారిగా దివ్య దర్శన టోకెన్లకు ఎగబడ్డారు. ఈ క్రమంలో విధుల్లో ఉన్న పోలీస్, టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై క్యూ లైన్ లలో పరిస్థితిని అదుపు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది' అని టీటీడీ తెలిపింది.తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణంలోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి, పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

# ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి గుడ్‌న్యూస్.. కేజీ రూ.20 మాత్రమే, షాపుల్లో తీసుకోండి




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యూ ఇయర్, సంక్రాంతి పండుగ సందర్భంగా కార్డుదారులకు రాయితీపై గోధుమ పిండిని అందించాలని నిర్ణయించింది. మార్కెట్ ధర కంటే తక్కువగా కిలో రూ.20కే నాణ్యమైన చక్కీ గోధుమ పిండిని రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయనుంది. ఈ పథకం ద్వారా పేద ప్రజలు కూడా పండగ సమయంలో పిండి వంటలు చేసుకునే అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు తీపికబురు చెప్పింది.. న్యూ ఇయర్, సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి నెల రేషన్‌లో కార్డుదారులకు రాయితీపై గోధుమ పిండిని అందించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మార్కెట్‌లో గోధుమ పిండి ధరలు నాణ్యతను బట్టి కిలో రూ.40 నుంచి రూ.80 వరకు ఉన్నాయి. కొన్ని స్థానిక రకాలు కిలో రూ.30కే దొరుకుతున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన చక్కీ గోధుమ పిండిని కిలో రూ.20కే అందించాలని నిర్ణయించింది. ఈ పథకాన్ని మొదట 26 జిల్లా కేంద్రాలతో పాటు ముఖ్యపట్టణాలు, నగరాల్లో అమలు చేయనున్నారు. ప్రతి రేషన్ కార్డుకు కిలో చొప్పున గోధుమ పిండిని పంపిణీ చేయడానికి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చర్యలు తీసుకుంటోంది. జాతీయ ఆహార భద్రత పథకం కింద కేంద్రం నెలకు 1,838 టన్నుల గోధుమలను రాష్ట్రానికి తాత్కాలికంగా కేటాయిస్తోంది. గతంలో, ఈ గోధుమలను కార్డుదారులకు సరిగ్గా అందించలేదు. పిండి నాణ్యత బాగోలేదని, వాసన వస్తోందని కార్డుదారులు తీసుకోవడానికి ముందుకు రాకపోవడంతో ఈ పథకాన్ని పైలట్ దశలోనే నిలిపివేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద ప్రజలు న్యూ ఇయర్, సంక్రాంతికి పిండి వంటలు చేసుకునేలా గోధుమ పిండిని రాయితీపై అందించాలని నిర్ణయించింది. కేంద్రం కేటాయించిన గోధుమలను ఎఫ్‌సీఐ ద్వారా తీసుకున్న రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, వాటిని నాణ్యమైన గోధుమ పిండిగా మార్చి, ప్రతి రేషన్ కార్డుకు ఒక కిలో చొప్పున ప్యాకెట్లలో పంపిణీ చేయడానికి సిద్ధమవుతోంది. ఈ నెల చివరి నాటికి అన్ని జిల్లాల్లోని రేషన్ షాపులకు ఈ పిండిని చేర్చి, జనవరి 1 నుంచి కార్డుదారులకు అందజేయాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ గోధుమ పిండిని తీసుకోవడానికి రేషన్ కార్డుదారులు ఆసక్తి చూపిస్తే, వారి డిమాండ్‌ను బట్టి రాష్ట్రంలోని కార్డుదారులందరికీ ప్రతి నెలా సబ్సిడీపై గోధుమ పిండిని సరఫరా చేసేందుకు పౌరసరఫరాల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఈ పథకం ద్వారా సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ గోధుమ పిండిని నాణ్యతతో కూడిన చెక్కీ గోధుమ పిండిగా మార్చి పంపిణీ చేస్తారు. ప్రతి రేషన్ కార్డుకు ఒక కిలో చొప్పున ప్యాకెట్లలో అందిస్తారు. ఈ ప్యాకెట్లను రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ముఖ్యపట్టణాలు, నగరాల్లోని రేషన్ షాపులకు తరలిస్తారు. జనవరి 1 నుంచి కార్డుదారులకు వీటిని పంపిణీ చేస్తారు. దీనివల్ల పేద ప్రజలు కూడా పండుగ సమయంలో పిండి వంటలు చేసుకునే అవకాశం లభిస్తుంది.ఏపీ ప్రభుత్వం ప్రజలకు పోషకాహారం అందించే లక్ష్యంతో గోధుమ పిండిని పంపిణీ చేయనుంది. తొలివిడతలో పట్టణాల్లోని లబ్ధిదారులకు, ఆ తర్వాత గ్రామీణ ప్రాంతాల వారికి ఈ పిండిని కేటాయిస్తారు. త్వరలోనే రేషన్ డిపోల ద్వారా రాగులు, జొన్నలు కూడా పంపిణీ చేసే అవకాశాలున్నాయి. ఈ పథకం ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు జరుగుతోంది. ఈ పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుంది. వీటిని రేషన్ డిపోల ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఏపీలో స్కూల్ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. సంక్రాంతి సెలవుల లిస్ట్ ఇదే, ఏకంగా 14 రోజులు సెలవులు!




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 2026 సంక్రాంతికి 9 రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. జనవరి 10 నుంచి 18 వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. తెలంగాణలో కూడా ఇదే తరహాలో సెలవులు ఉండే అవకాశం ఉంది. జనవరిలో వసంత పంచమి, గణతంత్ర దినోత్సవం వంటి ఇతర సెలవులు కూడా ఉన్నాయి. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని ఈ సెలవులు ప్రకటించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు పెద్ద పండుగ సంక్రాంతి.. రాష్ట్రానికి చెందిన ఎవరైనా దేశ, విదేశాల్లో ఎక్కడ ఉన్నా సంక్రాంతిని మాత్రం సొంత ఊరిలో జరుపుకోవాలనే కోరిక ఉంటుంది. ఏపీ నుంచి వెళ్లి పొరుగు రాష్ట్రాల్లో నివాసం ఉంటున్నవారు కూడా సంక్రాంతికి కచ్చితంగా సొంత ఊరికి వస్తారు.. చక్కగా కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఇటు తెలంగాణలో కూడా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. అయితే సంక్రాంతి పండుగకు ప్రతి ఏటా స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటిస్తారు. ఈసారి కూడా సంక్రాంతి సెలవులపై క్లారిటీ వచ్చిది.. 2026 సంక్రాంతికి వారానికిపైగా సెలవులు ఉంటాయి.ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులపై క్లారిటీ వచ్చింది. జనవరి 10 నుంచి జనవరి 18 వరకు 9 రోజుల పాటూ పాటు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు సంక్రాంతి పండుగ సెలవుల్ని ఫైనల్ చేశారు. జనవరి 19 నుంచి పాఠశాల తిరిగి ప్రారంభమవుతాయని చెబుతున్నారు. అయితే కాలేజీలకు సంక్రాంతి సెలవులపై క్లారిటీ రావాల్సి ఉంది అంటున్నారు. జనవరి 10 శనివారం రాగా.. రెండో శనివారం కావడంతో సెలవు. ఇక జనవరి 11 ఆదివారం వచ్చింది.. జనవరి 18 కూడా ఆదివారమే. ఇలా సంక్రాంతి సెలవులు ఆరు రోజులు అనుకుంటే.. రెండో శనివారంతో పాటుగా, మరో రెండు రోజులు ఆదివారాలు రావడంతో 9 రోజులు సెలవులు వచ్చాయిఅయితే ఈసారి సంక్రాంతికి 9 రోజులు సెలవులు ఫిక్స్ అంటున్నారు.. ఎలాంటి మార్పులు ఉండబోవు అంటున్నారు. జనవరిలో దాదాపు 14 రోజులు సెలవులు ఉన్నాయి.. సంక్రాంతికి 9 రోజుల పాటూ జనవరి 4న ఆదివారం, జనవరి 23న వసంత పంచమి, జనవరి 24న రెండో శనివారం, జనవరి 25న ఆదివారం, జనవరి 26న గణతంత్ర దినోత్సవాలను కలిపితే 14 రోజుల వరకు సెలవులు ఉండే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం సంక్రాంతి సెలవులపై అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

తెలంగాణలో సంక్రాంతి సెలవులు ఇలా..

తెలంగాణలో సంక్రాంతి సెలవుల విషయానికి వస్తే.. ఇక్కడ కూడా జనవరి 10 నుంచి జనవరి 15 వరకు సెలవులు ఇచ్చే అవకాశం ఉంది అంటున్నారు. లేదంటే జనవరి 10 నుంచి 17 వరకు సెలవులు ఇస్తారా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. ఎందుకంటే తెలంగాణలో చదువుతున్న ఏపీకి చెందిన విద్యార్థులు పండుగ కోసం ఊరికి వెళతారు కాబట్టి 17 వరకు సెలవులు ఇచ్చే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

జనవరిలో మరికొన్ని సెలవులు

జనవరి నెలలో మరికొన్ని ముఖ్యమైన సెలవులు కూడా ఉన్నాయి. జనవరి 23న వసంతపంచమి / సరస్వతి పూజ / సుభాష్ చంద్ర బోస్ జయంతి.. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెలవు ఉంటుంది. జనవరి 13 మంగళవారం : భోగి పండుగ , జనవరి 14 బుధవారం : ఉత్తరాయణం పుణ్యకాలం ప్రారంభం, మకర సంక్రాంతి ), జనవరి 15 గురువారం : కనుమ పండుగ .

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# తిరుపతిలో కలకలం..





అమరావతి :తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ గుగులోతు సర్దార్ నాయక్ అనుమానాస్పద రీతిలో కారులో విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. రోజుల తరబడి కనిపించకుండా పోయిన ఆయన మృతదేహం కుళ్ళిన స్థితిలో దొరకడంతో, కుటుంబ సభ్యులు, సహోద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అసలు ఏం జరిగిందనే దానిపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.తిరుపతి ఎస్వీ (శ్రీ వేంకటేశ్వర) యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అనుమానాస్పద మృతి కలకలం రేపింది. గుగులోతు సర్దార్ నాయక్ ఎస్వీ యూనివర్శటీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అలిపిరి జూపార్క్ రోడ్‌లో ఆయన తన సొంత కారులోనే పడుకొని విగతజీవిగపడి ఉన్నారు. కారులో నాయక్ మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విచారణ మొదలు పెట్టారు.. మృతదేహం దొరికిన కారు, పరిసరాలను పరిశీలించి కొన్ని ఆధారాలను సేకరించారు. సర్దార్ నాయక్ మరణించి రోజులు కావడంతో మృతదేహం కుళ్లిన స్థితికి చేరుకుంది. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా హాస్పిటల్‌కు తరలించారు.మృతుడు సర్దార్ నాయక్ స్వస్థలం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తండా ధర్మారంగా గుర్తించారు. నాయక్ మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు.. వారు వస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయని చెబుతున్నారు. ఈ ఘటన రెండు రోజుల క్రితం జరిగిందని చెబుతున్నారు.. అయినా ఎవరికీ తెలియలేదంటున్నారు. నాయక్ మరణంతో కుటుంబ సభ్యులు, సహోద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.ఎస్వీ యూనివర్శిటీ అసోసియేట్ ప్రొఫెసర్ గుగులోతు సర్దార్ నాయక్ రెండు రోజులుగా కనిపించకుండా పోయారు.. రెండు రోజుల పాటు ఎవరికీ కనిపించలేదు. ఆయన తన ఇంటి నుంచి బయటకు రాలేదు. యూనివర్శిటీకి కూడా వెళ్ళలేదు.. దీంతో ఆయన కుటుంబ సభ్యులు చాలా కంగారు పడ్డారు. ఆయన కోసం వెతికారు. .కానీ ఎక్కడా కనిపించలేదు. శుక్రవారం ఉదయం కొందరు వ్యక్తులు ఆయన మృతదేహాన్ని చూశారు. ఈ వార్తతో అందరూ షాక్ అయ్యారు. మూడు నెలలు క్రితం ఎంబీఏ డిపార్ట్మెంట్‌లో విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని నాయక్‌ను ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ నాయక్ మద్యానికి బానిస అయ్యారని చెబుతున్నారు. అయితే ప్రొఫెసర్ మరణంపై ఎస్వీ యూనివర్సిటీ అధికారులు స్పందించాల్సి ఉంది.ప్రొఫెసర్ సర్దార్ నాయక్ మరణంపై పోలీసుల విచారణ జరుగుతోంది. ఆయన మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ సంఘటన యూనివర్శిటీలో విషాద ఛాయలు అలుముకుంది. కొంతకాలంగా తిరుపతి ఎస్వీ యూనివర్సిటీని వరుసగా వివాదాలు వెంటాడుతున్నాయి. ఇటీవల సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథ్ రెడ్డి ర్యాగింగ్, వేధింపుల ఆరోపణలతో సస్పెండ్ అయ్యారు. అలాగే సంస్కృతం యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్ట్ కలకలం రేపింది. ఇప్పుడు యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ నాయక్ అనుమానాస్పద మరణం సంచలనంగా మారింది.

# ఏపీ ప్రజలకు తీపికబురు.. హమ్మయ్యా, ఆ భూముల్ని దర్జాగా అమ్ముకోవచ్చు



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల భూముల సమస్యలపై దృష్టి సారించింది. ముఖ్యంగా 22-ఏ నిషిద్ధ జాబితాలో ఉన్న భూములకు విముక్తి కల్పించే పనిలో ఉంది. ఇటీవల కలెక్టర్ల సదస్సులో ఈ అంశంపై చర్చ జరగగా, ఏలూరు తర్వాత శ్రీకాకుళంలో 'మీ చేతికి.. మీ భూమి - 22ఏ భూ స్వేచ్ఛ' పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అర్హులైన రైతులకు న్యాయం చేస్తూ, భూముల రీ-సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల భూములకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించే పనిలో ఉంది. ప్రభుత్వ రికార్డుల్లో 22-ఏ నిషిద్ధ జాబితాలో ఉన్న భూములకు విముక్తి కల్పించే పనిలో ఉంది. ఇటీవల కలెక్టర్ల సదస్సులో కూడా ఈ అంశంపై చర్చ జరిగింది.. ఈ సమస్యల్ని పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. ఏలూరు జిల్లాలో ఈ 22-ఏ భూముల సమస్యల్ని పరిష్కరించగా.. తాజాగా శ్రీకాకుళం జిల్లాలో కూడా చర్యలు చేపట్టారు. ఇవాళ శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'మీ చేతికి.. మీ భూమి - 22ఏ భూ స్వేచ్ఛ' పేరుతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అర్హులైన రైతులు, భూ యజమానులకు న్యాయం చేస్తున్నారు.గతంలో భూముల రీ-సర్వే నిర్వహించగా.. అర్హత ఉన్న భూములను కూడా 22-ఏ జాబితాలో చేర్చారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమస్యను పరిష్కరించి అర్హులైన వారికి న్యాయం చేస్తున్నారు. రైతుల అభ్యంతరాలను స్వీకరించి, రికార్డుల్లో పారదర్శకతను పెంచనున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా 22-ఏ జాబితాలో చేర్చిన భూములకు విముక్తి లభించనుంది. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22-ఏ జాబితాల్లో భూములు తప్పుగా చేర్చారు. ప్రజలు భూమి పత్రాలు, ఇతర ఆధారాలతో నేరుగా జడ్పీ హాల్‌లో ఫిర్యాదు చేశారు.ఈ మెగా డ్రైవ్‌లో అర్హత ఉండి కూడా గతంలో జరిగిన పొరపాట్ల వల్ల ఇబ్బందులు పడుతున్న భూ యజమానులు తమ భూములను సరిదిద్దుకున్నారు. తమ భూమికి సంబంధించిన అన్ని పత్రాలు, ఇతర ఆధారాలను తీసుకుని వెళ్లిన వారి సమస్యలను అధికారులు నేరుగా విని పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల అధికారులు పాల్గొన్నారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, అధికారులకు తగిన సూచనలు చేశారు. శ్రీకాకుళం జిల్లా మాత్రమే కాదు మరికొన్ని జిల్లాల్లో కూడా ఈ డ్రైవ్ నిర్వహించాలని భావిస్తున్నారు.. అలాగే ఏళ్ల తరబడి ఇబ్బందిగా మారిన సమస్యకు పరిష్కారం దొరకడంతో ప్రజలు ఆనందంలో ఉన్నారు. అలాగే ఈ భూములు ఇబ్బందుల్లో ఉండటంతో క్రయ, విక్రయాలకు అవకాశం లేకుండా పోయింది.. ఈ సమస్యలు పరిష్కారం అయితే భూముల్ని అమ్ముకునేందుకు అవకాశం ఉంటుంది.

# తిరుమలలో ఆ దర్శన టికెట్లు కౌంటర్‌లలో ఇవ్వరు.. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాల్సిందే!

అమరావతి :తిరుమల శ్రీవారి దర్శనం కోసం శ్రీవాణి టికెట్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో ఉన్న ఈ టికెట్లను ఆన్‌లైన్‌లోకి మార్చాలని టీటీడీ యోచిస్తోంది. భక్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, జనవరి నుంచి ఈ కొత్త విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు. అయితే, తిరుమలలో ఉన్నవారికి మాత్రమే ఆన్‌లైన్‌లో టికెట్లు లభించేలా నిబంధనలు ఉండనున్నాయి. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది.తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ఆర్జిత సేవలు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, %నాణ%, అంగప్రదక్షిణం, శ్రీవాణి ట్రస్ట్, వీఐపీ బ్రేక్, ఇలా భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. వీటిలో శ్రీవాణి దర్శన టికెట్లు చాలా ముఖ్యం.. ఇటీవల కాలంలో ఈ టికెట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో మార్పులు తీసుకురావడానికి టీటీడీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఈ టికెట్లను త్వరలో ఆన్‌లైన్ విధానంలోకి తీసుకురావాలని యోచిస్తున్నారు. దీనివల్ల భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు.రూ.10,500 విలువైన శ్రీవాణి దర్శన టికెట్లకు భక్తుల నుంచి విపరీతమైన ఆదరణ లభిస్తోంది. ప్రస్తుతం శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో మూడు నెలల ముందుగానే అందుబాటులో ఉంచుతున్నారు. రోజుకు 500 టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండగా.. అవి కొద్ది క్షణాల్లోనే బుక్ అయిపోతున్నాయి. ఆఫ్‌లైన్ విధానంలో, తిరుమలలో రోజుకు 800 శ్రీవాణి దర్శన టికెట్లను జారీ చేస్తున్నారు. అలాగే, తిరుపతి విమానాశ్రయంలో మరో 200 టికెట్లను ప్రతిరోజూ అందిస్తున్నారు. ఈ ఆఫ్‌లైన్ కోటాను కూడా ఆన్‌లైన్‌లోకి మార్చాలని ప్లాన్ చేస్తోందిశ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు తిరుమలకు నేరుగా వస్తున్నారు. కొండపై అన్నమయ్య భవనం ఎదురుగా ఉన్న ఆఫ్‌లైన్ టికెట్ జారీ కేంద్రం దగ్గర ఉదయం ఆరు గంటలకు టికెట్లు ఇస్తారు. కానీ భక్తులు మాత్రం ముందురోజు రాత్రి ఏడు గంటల నుంచే టికెట్ల కోసం కౌంటర్ దగ్గర పడిగాపులు కాస్తున్నారు. ఇలా రాత్రంతా బయట ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నారు.. వారికి కనీసం ఉండటానికి గదులు కూడా దొరకడం లేదంటున్నారు. ఈ శ్రీవాణి దర్శనం టికెట్ల కోటా చాలా తక్కువగా ఉంది. అందువల్ల, టికెట్లు దొరకని భక్తులు నిరాశ చెంది, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఈ సమస్యల్ని టీటీడీ గమనించింది.విమానాశ్రయంలో జారీ చేసే శ్రీవాణి దర్శన టికెట్ల విషయంలో కూడా భక్తులు ఇబ్బందులు పడుతున్నారట.. అందుకే ఆన్‌లైన్‌లో టికెట్లు విడుదల చేయాలని భావిస్తున్నారట. శ్రీవాణి దర్శనం టికెట్ల జారీలో భక్తులు పడుతున్న ఇబ్బందుల్ని టీటీడీ అధికారులు గుర్తించారు. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో తెలుసుకోవడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తమ నివేదికలో, ఆఫ్‌లైన్‌లో టికెట్లు ఇవ్వడం వల్ల ఇబ్బందులు వస్తాయన్నారు. అందుకే ఈ ఆఫ్‌లైన్‌ను కొనసాగించకూడదని టీటీడీ భావిస్తోందట.

# ఏపీలో ఆయిల్, గ్యాస్ డ్రిల్లింగ్‌కు ఎన్‌వోసీ.. ఆ జిల్లాలో 20 చోట్ల డ్రిల్లింగ్, కండిషన్స్ అప్లై



అమరావతి :కృష్ణా జిల్లాలో చమురు, గ్యాస్ డ్రిల్లింగ్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. వేదాంత సంస్థకు 20 చోట్ల బావులు తవ్వడానికి వీలు కల్పిస్తూ, నీటిపారుదల శాఖ నుంచి ఈ అనుమతి లభించింది. అయితే, నీటి వనరులను కాపాడటం, పర్యావరణ పరిరక్షణ వంటి కఠిన నిబంధనలను పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్‌షోర్ చమురు గ్యాస్ డ్రిల్లింగ్‌కు షరతులతో కూడిన ఎన్‌వోసీ జారీ చేసింది. కృష్ణా జిల్లాలో 20 చోట్ల డ్రిల్లింగ్‌కు ఎన్‌వోసీ మంజూరు చేశారు. డిస్కవర్డ్ స్మాల్‌ఫీల్డ్ పాలసీ 2018 కింద ఇప్పటికే వేదాంతకు అనుమతులు ఇచ్చారు. ఈ క్రమంలో మొత్తం 35 చోట్ల డ్రిల్లింగ్‌కు ఎన్‌వోసీ కోసం వేదాంత ధరఖాస్తు చేసుకోగా.. 20 చోట్ల మాత్రమే ఎన్‌వోసీ మంజూరు చేశారు. వేదాంత లిమిటెడ్ (కెయిర్న్ ఆయిల్ %ద% గ్యాస్ డివిజన్) సంస్థకు 'డిస్కవర్డ్ స్మాల్ ఫీల్డ్ పాలసీ 2018' కింద అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రతిపాదిత బ్లాక్ మధ్యలో బందరు కాలువ వెళు_స్నందున.. ఆన్షోర్ ఆయిల్, గ్యాస్ అభివృద్ధి, ఉత్పత్తి కోసం వివిధ గ్రామాల్లోని 35 ప్రదేశాలలో బావులు తవ్వడానికి ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ నుంచి 'అభ్యంతరం లేదని' మంజూరు చేయాలని వేదాంత కోరింది. ఏపీ ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించిన తర్వాత వేదాంతకు 20 బావులు తవ్వడానికి ఎన్‌వోసీ జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని విజయవాడలోని ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్), నీటిపారుదల శాఖ, విజయవాడలోని చీఫ్ ఇంజనీర్, కృష్ణా డెల్టా సిస్టమ్, కృష్ణా జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. ఈ ఎన్‌వోసి కేవలం నీటిపారుదలశాఖకు సంబంధించి మాత్రమే జారీ చేశారు.వేదాంత తమ కార్యకలాపాలు ప్రారంభించే ముందు.. అన్ని సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులను నిబంధనల ప్రకారం పొందాల్సి ఉంటుంది. బందరు కాలువ, కేడీఎస్ కాలువ నెట్‌వర్క్, డ్రైనేజీ నెట్‌వర్క్, చెరువులు, రిజర్వాయర్ల నుంచి నీటిని ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. నీటి వనరులను కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అందుకే ఈ %చీూజ%లో కొన్ని షరతులు విధించారు. బావులు తవ్వేటప్పుడు నీటిపారుదలకు సంబంధించి ఎలాంటి ఆటంకం కలిగించకూడదు. బందరు కాలువ వంటి నేరుగా నీటిని వాడకూడదు. ఈ నిబంధనలు పాటించకపోతే, అనుమతులు రద్దు అయ్యే అవకాశం ఉంది.వేదాంత సంస్థ తమ కార్యకలాపాలు ప్రారంభించే ముందు, పర్యావరణ, అటవీ, ఇతర సంబంధిత శాఖల నుంచి కూడా కచ్చితంగాఅవసరమైన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాతే, బావుల డ్రిల్లింగ్ మొదలవుతుంది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. దేశీయ చమురు ఉత్పత్తి పెరగడానికి దోహదపడుతుంది అంటున్నారు. అయితే స్థానిక ప్రజల ప్రయోజనాలను, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పనులు జరగాలని అందరూ కోరుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియను నీటిపారుదల శాఖతో పాటుగా కృష్ణా జిల్లా ప్రభుత్వ అధికారులు పర్యవేక్షిస్తారు.

# వైభవ్ సూర్యవంశీకి బాలల అత్యున్నత పురస్కారం.. ప్రధాని మోదీతో మీట్, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు



అమరావతి : 14 ఏళ్ల బిహార్ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం దక్కింది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని వైభవ్ సూర్యవంశీ స్వీకరించాడు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీని కూడా కలవనున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో రికార్డు సృష్టించాడు. బిహార్‌కు చెందిన 14 ఏళ్ల క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నాడు. తన దూకుడు బ్యాటింగ్‌తో ఇప్పటికే దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న వైభవ్‌కు ఇప్పుడు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం దక్కింది. ఈ పురస్కారాన్ని న్యూఢిల్లీ వేదికగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వైభవ్ స్వీకరించాడు.పురస్కార ప్రదానోత్సవం అనంతరం, వైభవ్‌తో పాటు ఇతర అవార్డు గ్రహీతలు ప్రధాని నరేంద్ర మోదీని ప్రత్యేకంగా కలుసుకోనున్నారు. దేశ యువతలో ప్రేరణ నింపే లక్ష్యంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. క్రికెట్ రంగంలో అద్భుత ప్రతిభను కనబరిచినందుకుగాను ఈ పురస్కారం వైభవ్‌కు దక్కింది. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అతడి కెరీర్‌లో ఓ చారిత్రక ఘట్టంగా నిలిచింది.అవార్డు కార్యక్రమంలో పాల్గొనడం కారణంగా వైభవ్ విజయ్ హజారే ట్రోఫీ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు. ఫీల్డ్‌లో ఆడే అవకాశం కోల్పోవడం ఏ ఆటగాడికైనా కష్టమే అయినా, దేశ స్థాయిలో గౌరవం అందుకోవడం జీవితంలో అరుదైన అవకాశం అని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ తొలి మ్యాచ్‌లో వైభవ్ చేసిన ప్రదర్శనతో రికార్డులు బద్దలయ్యాయి. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి, బిహార్‌ను భారీ స్కోర్ దిశగా నడిపించాడు. ఆ ఇన్నింగ్స్‌తో వైభవ్ దేశీయ క్రికెట్‌లో అత్యంత దూకుడు బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. చిన్న వయసులోనే పెద్ద రికార్డులు నెలకొల్పుతూ, భవిష్యత్ భారత క్రికెట్‌కు ఆశాజనకంగా మారాడు. సీనియర్ జట్టులోకి కూడా వైభవ్‌ను తీసుకోవాలనే వాదన కూడా వినిపిస్తోంది.ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం అనేది 5 నుంచి 18 ఏళ్ల పిల్లలకు ఇచ్చే భారతదేశ అత్యున్నత పౌర గౌరవం. సాహసం, కళ - సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు, సైన్స్ అండ్ టెక్నాలజి, సామాజిక సేవ, క్రీడల్లో ప్రతిభ చూపిన బాలలకు ఈ అత్యున్నత పురస్కారాన్ని అందజేస్తారు.

# ఏపీలో వారందరికి గుడ్‌న్యూస్.. 50 ఏళ్లకే పింఛన్, 40శాతం రాయితీతో ఆటోలు



అమరావతి : రాష్ట్రంలో మత్స్యకారులకు ఏపీ ప్రభుత్వం తీపికబురు అందించింది. సంక్షేమ పథకాలతో పాటు, త్వరలో ఆటోలు, ఇంజిన్‌తో కూడిన బోట్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. వేటకు వెళ్లేవారికి రూ.20 వేల ఆర్థిక సహాయం, 50 ఏళ్లు నిండిన వారికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. పీఎంఎంఎస్‌వై పథకం కింద రాయితీపై పరికరాలు లభిస్తాయి.ఏపీలో మత్స్యకారులకు మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తీపికబురు చెప్పారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అంతేకాదు త్వరలోనే మత్స్యకారులకు ఆటోలు కూడా మంజూరు చేస్తామన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడు పాలెంలో క్యాంప్ కార్యాలయంలో మంత్రి మత్స్యకారులకు సంప్రదాయ వలలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో రవికుమార్, టీడీపీ నేతలుకార్యకర్తలు పాల్గొన్నారు.ప్రతి యూనిట్ వలల విలువ రూ.2,43,700 అని, మొత్తం ఏడుగురు మత్స్యకారులకు ఈ వలలను అందజేసినట్లు మంత్రి వివరించారు. ఇది మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించినదని తెలిపారు. ప్రభుత్వం మత్స్యకారులకు ఇంజిన్‌తో కూడిన బోట్లను కూడా త్వరలో అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ బోట్ల ధర సుమారు రూ.52 లక్షల వరకు ఉంటుందని, ఇది వారి చేపల వేట సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని తెలిపారు. ఇలా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీపై యంత్రాలు ఇస్తూ తమ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందన్నారు మంత్రి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారులకు ఆర్థికంగా అండగా నిలుస్తోందని.. గతంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.4,500 ఆర్థిక సహాయం అందిస్తే.. ఇప్పుడు వేటకు వెళ్లే మత్స్యకారులకు రూ.20 వేలు అందిస్తున్నామన్నారు మంత్రి స్వామి. అలాగే 50 ఏళ్లు నిండిన మత్స్యకారులకు పింఛను అందజేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో ఆటోలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉదాహరణకు ఆటో ధర రూ.2లక్షలు ఉందనుకుంటే.. రూ.80 వేల వరకు సబ్సిడీ వస్తుంది. మత్స్య సంపద ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని.. రాష్ట్ర ప్రభుత్వం దీనిని మరింతగా పెంపొందించేందుకు తగిన చర్యలు చేపడుతుందన్నారు.ఏపీ ప్రభుత్వం పీఎంఎంఎస్‌వై పథకం కింద కేంద్రం సహకారంతో.. మత్స్యకారులకు ఇంజిన్, తెప్ప, వల, పడవలు రాయితీపై ఇస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హులైన మత్స్యకారులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఓబీసీలకు 40 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం రాయితీ ఇస్తారు. మత్స్యకారులు రాయితీ కింద వేటకు సంబంధించిన సబ్సిడీ పరికరాలు పొందాలంటే సొంత బోటుతో పాటు లైసెన్సు ఉండాలి. రాయితీ పోను మిగిలిన డబ్బులు మత్స్యకారులు డీడీ రూపంలో చెల్లిస్తే సరిపోతుంది.

# New Year Celebrations In Hyd: New Rules Inside!



In just a week from now, the entire world will be welcoming New Year 2026, and even Hyderabad is preparing for the same as usual. The New Year celebrations across the city are being planned in a grand manner by the organisers and the authorities have issued crucial regulations in this regard.As per the special orders, bars, clubs, permitted events and tourism locations across Telangana will be allowed to serve liquor up to 1:00 am on December 31. The relaxation applies only to establishments that have obtained prior permission from the Excise Department.However, Liquor shops are to be closed by midnight. A-4 liquor shops have been permitted to sell liquor only up to 12:00 midnight on December 31. No sale beyond the stipulated time will be allowed under any circumstances.Apart from that, the police authority is including the Commissioner of Hyderabad city Police have confirmed that there will be multiple drunk driving tests across the city.The city police have taken the drunk driving aspect very seriously, and any offender will have to face serious consequences without any exceptions in this regard. It is evident that Hyderabad city police is scheduled to go very hard against potential detractors of these regulations.Apart from that, the Hyderabad police have also communicated that any kind of drugs and confiscated substances are strictly prohibited, and any consumers will have to face the strict legal consequences.

# Another Indian Girl Killed In Canada!



In the recent years, the volume of the Indian population travelling to the United States and Canada for higher studies and better employment opportunities has been on a constant rise. This would naturally amp up the fatality as well.In this context, something interesting and tragic has been established as an Indian origin. Individual has reportedly been found dead in Canada.The communication from the Indian consulate in Canada stated that “We are deeply saddened and shocked by the murder of Ms. Himanshi Khurana, a young Indian national, in Toronto. We extend our deepest condolences to her bereaved family during this moment of profound grief.The Consulate has been in close touch with the matter over the past few days, and all possible assistance is being extended to the family in close coordination with local authorities.”Toronto Police say Khurana was reported missing on Friday, Dec 19, around 10:41 pm, from the Strachan Ave–Wellington St W area. On Saturday, Dec 20, at about 6:30 am, officers found her deceased inside a residence. Her death has been classified as a homicide. Police say the victim and suspect were known to each other.The suspect has been identified as Abdul Ghafoori and the police authorities have issued a statewide search warrant against him and have taken up this case on priority.

# Trump 100K H1B Fee: What’s Federal Court Verdict!



One of the radical decisions taken by the Donald Trump administration in the United States is the 100K fee imposition on H1B fee. A US federal judge has upheld former President Donald Trump’s decision to impose a massive 100K dollar fee on new H1B visa applications, marking a major setback for American business groups and foreign professionals.The ruling dismissed a legal challenge filed by the US Chamber of Commerce and other industry bodies that argued the fee was excessive and violated immigration law.The court ruled that the president has broad authority to regulate immigration policy and that setting higher visa fees falls within executive powers. The judge stated that policy decisions aimed at protecting domestic jobs and reshaping immigration priorities cannot be easily overturned by courts unless they clearly violate the law.Supporters of the decision argue that the steep fee will discourage over dependence on foreign labor and push companies to hire more American workers.However, critics warn that the move could severely hurt industries such as technology, healthcare, and engineering that rely heavily on skilled foreign talent. Smaller companies may find it nearly impossible to afford such costs, potentially limiting innovation and global competitiveness.The 100K dollar charge applies only to new H1B applications and not to renewals. Business groups have expressed disappointment and are considering further legal options. For thousands of aspiring professionals, especially from India, the ruling adds uncertainty and raises serious questions about the future accessibility of the H1B visa program.

# Worst Shocker: 30 Indians Arrested In California!



California is one of the leading hosts of the Indian community in the United States and now we have a shocking report coming out in this regard. US authorities have arrested 30 Indian nationals in California during a major immigration enforcement operation, triggering concern among the Indian community. According to officials, the individuals were living in the United States without valid immigration status and were employed as commercial truck drivers. The arrests took place at immigration checkpoints and during coordinated inspections conducted by US Customs and Border Protection along with other federal agencies.The operation identified nearly 50 undocumented immigrants who were operating heavy vehicles using commercial driving licenses issued by various US states.While holding a commercial license is legal, federal authorities stated that driving large trucks without proper immigration authorization violates US law. Officials also raised safety concerns, noting that commercial trucking requires strict compliance with federal regulations.The enforcement drive was reportedly part of a broader effort to tighten border security and ensure highway safety. US officials said recent accidents involving undocumented commercial drivers had prompted closer scrutiny of trucking companies and drivers alike. As a result, inspections were intensified across several highways and checkpoints in California. The arrested individuals are now facing immigration proceedings, which could lead to detention or deportation. The incident has sparked renewed debate around immigration enforcement, work authorization, and the challenges faced by skilled and unskilled immigrant workers in the United States, especially amid tightening immigration policies.

# Software Engineers, Get Ready To Write 1M Lines Code



One of the leading tech exponents in the world, Microsoft has announced an ambitious plan with regard to the upgradation of the existing C and C++ code. The company has indicated the same through a post from a senior officials at Microsoft.Microsoft wants to use AI to wipe out all C and C++ code by 2030 and replace everything with Rust. Their new “North Star” metric has categorized the work load management to 1 engineer, 1 month, 1 million lines of code.Microsoft Distinguished Engineer Galen Hunt writes in a post on LinkedIn. “My goal is to eliminate every line of C and C++ from Microsoft by 2030. Our strategy is to combine AI and Algorithms to rewrite Microsoft’s largest codebases.He noted that North Star is ‘1 engineer, 1 month, 1 million lines of code.’ To accomplish this previously unimaginable task, we’ve built a powerful code processing infrastructure. Our algorithmic infrastructure creates a scalable graph over source code at scale.Our AI processing infrastructure then enables us to apply AI agents, guided by algorithms, to make code modifications at scale. The core of this infrastructure is already operating at scale on problems such as code understanding.” It was added.This would mean that Microsoft software developers must be preparing themselves for writing 1 million lines of code every month starting very soon.

# H1B Lottery Is Gone: What's The Effect on Indian Students!




The Donald Trump administration in the United States has started to crack down on the immigration policies and also student visas. The latest blow to the student community is scrapping of the H1B lottery system and let us have a look at the repercussions that it can have the Indian community.The United States Department of Homeland Security has decided to scrap the long standing H1B visa lottery system, marking a major shift in how work visas will be allocated in the future. Instead of random selection, the new process will prioritize applicants based on the wages offered by employers, giving preference to higher paying and higher skilled roles. This change is expected to come into effect from the FY 2027 H1B cycle.While the annual cap of 85,000 visas will remain unchanged, the method of selection is set to significantly alter the chances for applicants .Under the new weighted system, candidates with higher salary offers will receive multiple entries in the selection pool, while lower wage applicants may get only one. The stated aim of DHS is to protect American workers and ensure that the H1B program attracts top global talent aligned with market wages.However, the decision has raised serious concerns among international students, especially recent graduates. Many students and entry level professionals typically receive modest salary offers, putting them at a disadvantage under the new rules. Smaller companies and startups may also struggle to compete with large corporations offering premium pay.Overall, the move signals a tougher environment for students and early career professionals hoping to build careers in the US, while favoring experienced and high earning foreign workers.

# U.S. Public Charge Rule: What Does It Mean For Green Card Applicants?

United States immigration authorities have been finding new ways to torment Indian and also the international population in the country and they have come up with something new again.The proposed changes to the US public charge rule are raising serious concerns among immigrants, especially H1B visa holders waiting for green cards.Lawmakers warn that tightening this rule could create fear and confusion for legal immigrants who rely on permitted public benefits while building their lives in America.Under the public charge concept, immigration officials assess whether an applicant is likely to depend on government assistance in the future. Any expansion or vague interpretation of this rule could negatively affect green card applications.More than a hundred members of Congress have urged the Department of Homeland Security to retain the existing 2022 guidelines, arguing that they are clear and fair.They believe new changes would give immigration officers excessive discretion, leading to inconsistent decisions. This uncertainty may discourage immigrants from accessing healthcare or other essential services even when they are legally eligible, simply out of fear that it could harm their immigration prospects.Indian professionals on H1B visas are among the most affected, as they often face long green card backlogs. Many of them contribute significantly to the US economy and pay taxes for years while waiting for permanent residency.Lawmakers stress that creating additional hurdles through an expanded public charge rule would undermine trust in the legal immigration system and unfairly penalize hardworking, skilled immigrants who follow the rules and contribute to the country's growth.

# Which is India's Most Ordered Dish in 2025?



Over the last few years, the volume of the online food ordering culture in India has been on constant rise and now let us have a look at the most dish for the year 2025.This report is complied based on the information provided by online food ordering service, Swiggy as they've published the statistics for the year 2025 in a comprehensive manner.Swiggy's list of the top 10 most ordered dishes in India for 2025 offers a fascinating glimpse into the country's evolving food preferences while also reinforcing the timeless appeal of certain classics. Leading the chart by a massive margin is biryani with an astonishing 93 million orders, proving once again that it remains India's most loved comfort food across regions and age groups.Global fast food continues to enjoy strong demand, with burgers recording 44.2 million orders and pizzas close behind at 40.1 million. These numbers highlight the growing influence of quick service dining and the popularity of convenient, indulgent meals. At the same time, traditional South Indian dishes have held their ground remarkably well.Desserts also feature prominently on the list. White chocolate cake and gulab jamun reflect how celebrations, cravings and late night sweet orders are becoming more common. Meanwhile, items like chicken roll and chicken nuggets underline the steady demand for easy to eat snacks and street style food.Overall, the list reflects a perfect balance between tradition and modern tastes, with Indian classics, regional staples and global favorites all coexisting on the same plate.

1. Biryani (93M orders)
2. Burgers (44.2M)
3. Pizzas (40.1M)
4. Veg Dosa (26.2M)
5. Idli (11M)
6. White Chocolate Cake (6.9M)
7. Gulab Jamun (4.5M)
8. Chicken Roll (4.1M)
9. Chicken Nuggets (2.9M)
10. Medhu Vada

# Indians In US: Beware of Domestic Travel Also!



Now the latest developments are suggesting that the Indian community has been advised against the domestic travel prospect as well. An Indian origin individual has shared a very interesting story in this context and let us have a look into the same.According to the latest post from an Indian origin individual, who had an adverse situation upon his domestic travel in the United States, he was thoroughly asked and screened by the authorities even upon domestic travel.As posted by the Indian guy II had an interesting situation today at DFW Airport (Terminal D) during the security checkpoint where USCIS officers with a security dog were randomly stopping passengers, and I was taken aside, asked about my visa status (H-1B), shown that their system listed my 1-94 as F-1.He explained his change of status last year, informed them he didn't have my passport since it was a domestic flight and was traveling with only my Real ID, and then showed a soft copy of my I-797A on my phone, which they thoroughly checked and verified before telling him he was good to go.All ended well, but even for domestic travel within the U.S., it's always better to carry soft copies (or originals if possible) of important immigration documents like your 1-797, 1-94, and passport, because you never know when you might need them, he concluded in this electorate post.It is interesting to note that domestic travel has become a menace even more, considering the current situation for the Indian population in the country.

# Another Indian Medical Student Killed In Canada: What's Happening?



The number of fatal activities happening against the Indian community in Canada has been increasing by the week. And now, we have another one such shocking incident involving an Indian origin medical student in Canada.A tragic incident has shaken the Indian student community in Canada after an Indian doctoral student was shot dead near the University of Toronto Scarborough campus.The victim has been identified as Shivank Avasthi a 20 year old PhD student pursuing his studies in life sciences. He was found with a fatal gunshot injury near the Highland Creek Trail and Old Kingston Road area on December 23. Emergency services rushed to the location but he was declared dead at the scene.Canadian police have confirmed that the case is being treated as a homicide. According to officials the police initially received a call about an unknown disturbance in the area.When officers arrived they discovered the student lying on the ground with a gunshot wound. The suspects reportedly fled before police reached the spot and no arrests have been made so far. The motive behind the killing remains unclear and the investigation is ongoing.The victim was described by friends and classmates as a bright student with a promising academic future. He was also actively involved in campus activities and was part of the university cheerleading team which paid an emotional tribute to him.The Indian Consulate in Toronto expressed deep sorrow over the incident and stated that it is in touch with local authorities and the victim family to provide all possible assistance. The incident has raised fresh concerns about student safety in areas surrounding university campuses in Canada.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# విరాట్ కోహ్లీ సెంచరీ మిస్!



వన్డే ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ దుమ్మురేపుతున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీని సెంచరీతో మొదలెట్టిన కింగ్ కోహ్లీ.. రెండో మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న కోహ్లీ.. తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో గుజరాత్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ 61 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 77 పరుగులు చేసాడు. గుజరాత్ బౌలర్ విశాల్ జైస్వాల్ బౌలింగ్‌లో స్టంప్ ఔటయ్యాడు. భారీ షాట్ ఆడేందుకు స్టెప్ ఔటైన కోహ్లీని వికెట్ కీపర్ ఉర్విల్ పటేల్ స్టంపౌట్ చేశాడు. దాంతో విరాట్ కోహ్లీ సెంచరీ 23 పరుగుల దూరంలో చేజారింది.అంతర్జాతీయ టెస్ట్‌లతో పాటు టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న కోహ్లీ నిలకడైన ప్రదర్శనతో పరుగుల మోత మోగిస్తున్నాడు.ఆస్ట్రేలియా పర్యటనలో తొలి రెండు వన్డేల్లో డకౌట్ అయిన కోహ్లీ.. మూడో వన్డేలో(74లి)అజేయ హాఫ్ సెంచరీతో ఫామ్ అందుకున్నాడు. అనంతరం సౌతాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా 135, 102, 65 నాటౌట్‌తో చెలరేగాడు.అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ నయా రూల్‌తో విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగిన కోహ్లీ.. ఆంధ్ర జట్టుతో గత బుధవారం జరిగిన మ్యాచ్‌లో (131) సెంచరీతో చెలరేగాడు. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ దేశవాళీ వన్డే టోర్నీ ఆడిన కోహ్లీ.. అద్భుత శతకంతో ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. రెండో మ్యాచ్‌లోనూ అదే జోరును కొనసాగించాడు.ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులకు అనుమతి లేకపోవడంతో పాటు ప్రత్యక్ష ప్రసారం కూడా లేదు. దాంతో కోహ్లీ స్కోర్ కోసం నెటిజన్లు గూగుల్‌ను తెగ సెర్చ్ చేస్తున్నారు. బెంగళూరు అభిమానులు అయితే కోహ్లీ బ్యాటింగ్ చూసేందుకు మైదానం సమీపంలోని చెట్లు ఎక్కుతున్నారు.

# ప్చ్.. రోహిత్ శర్మ గోల్డెన్ డక్..!

ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025-26ని భారీ శతకంతో ప్రారంభించిన టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ.. ఆ జోరును కొనసాగించలేకపోయాడు. ఎలైట్ గ్రూప్-సీలో భాగంగా జైపూర్ వేదికగా శుక్రవారం ఉత్తరఖాండ్‌తో జరుగుతున్న రెండో లీగ్ మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన హిట్ మ్యాన్ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు.ఈ మ్యాచ్‌లో ముంబై టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగగా.. తొలి ఓవర్‌లోనే ఎదొర్కొన్న తొలి బంతికే రోహిత్ శర్మ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఉత్తరఖాండ్ బౌలర్ దేవంద్ర సింగ్ బోరా బౌలింగ్‌లో జగ్‌మోహన్ నాగర్‌కోటికి క్యాచ్ ఇచ్చి రోహిత్(0) వెనుదిరిగాడు. దాంతో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూసేందుకు భారీ సంఖ్యలో హాజరైన అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు.రోహిత్ శర్మ బ్యాటింగ్ చేసేందుకు అభిమానులు ఉదయం 7 గంటల నుంచే స్టేడియం బయట పడిగాపులు కాచారు. భారీ సంఖ్యలో అభిమానులు రావడంతో రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ మరో రెండు స్టాండ్స్‌లోకి అభిమానులను అనుమతించింది. కానీ వారిని రోహిత్ తీవ్రంగా నిరాశపర్చాడు.7 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ టోర్నీ బరిలోకి దిగిన రోహిత్.. సిక్కింతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర శతకంతో చెలరేగాడు. తనదైన దూకుడుతో 61 బంతుల్లోనే శతకం సాధించి ఈ టోర్నీలో ఈ ఘనతను అందుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డ్ సాధించాడు. హిత్ శర్మకు ఇది 37వ లిస్ట్ ఏ సెంచరీ కాగా.. కెరీర్‌లో ఫాస్టెస్ట్ లిస్ట్-ఏ శతకం. 38 ఏళ్ల వయసులోనూ రోహిత్ తనదైన శైలిలో చెలరేగాడు.రోహిత్ చివరిసారిగా 2018 అక్టోబర్‌లో విజయ్ హజారే ట్రోఫీ ఆడాడు. హైదరాబాద్‌తో సెమీఫైనల్లో బరిలోకి దిగాడు. మళ్లీ ఇన్నాళ్లకు విజయ్ హజారే ట్రోఫీ ఆడిన రోహిత్.. సిక్కింతో తొలి మ్యాచ్‌లోనే శతకం సాధించాడు. 17 ఏళ్ల తర్వాత విజయ్ హజారే ట్రోఫీలో సెంచరీ కొట్టాడు. అతను చివరిసారిగా 2008లో గుజరాత్‌పై 115 పరుగులతో అజేయంగా నిలిచాడు.రోహిత్(94 బంతుల్లో 18 ఫోర్లు, 9 సిక్స్‌లతో 155) భారీ శతకంతో ఈ మ్యాచ్‌లో ముంబై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సిక్కిం నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 236 పరుగులు చేసింది. అశిష్ తాపా(79) హాఫ్ సెంచరీతో రాణించాడు. అనంతరం ముంబై 30.3 ఓవర్లలో 2 వికెట్లకు 237 పరుగులు చేసి గెలుపొందింది. ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్‌కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ దక్కింది.అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో భారత ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ తెచ్చిన కొత్త నిబంధనతో రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్‌లు ఈ టోర్నీ ఆడుతున్నారు. రోహిత్, కోహ్లీలు రెండు మ్యాచ్‌లు ఆడుతారని వార్తలు వచ్చాయి. తొలి మ్యాచ్‌లో శతకంతో చెలరేగిన రోహిత్.. రెండో మ్యాచ్‌లో గోల్డెన్ డకౌటయ్యాడు.న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌తోనే అతను మళ్లీ మైదానంలోకి బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. జనవరి 11, 14, 18 తేదీల్లో వడోదర, రాజ్‌కోట్, ఇండోర్ వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది.

# మూవీ రివ్యూ : వృషభ

నటీనటులు: మోహన్ లాల్- సమర్జిత్ లంకేష్- నయన్ సారిక- రాగిణి ద్వివేది- అజయ్- నేహా సక్సేనా- వినయ్ వర్మ- ఆలీ- గరుడ రామ్ అయ్యప్ప పి.శర్మ- కిషోర్ తదితరులు

సంగీతం: సామ్ సీఎస్

ఛాయాగ్రహణం: ఆంటోనీ శాంసన్

నిర్మాతలు: శోభ కపూర్- ఏక్తా కపూర్- సీకే పద్మకుమార్- వరుణ్ మాథుర్- సౌరభ్ మిశ్రా- అభిషేక్ వ్యాస్- ప్రవీర్ సింగ్- విశాల్ గుర్నాని- జూహి పరేఖ్

రచన-దర్శకత్వం: నందకిశోర్




**మోహన్ లాల్ సినిమా అంటే దేశవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. ఈ ఏడాది ఆయన ఇప్పటికే ఎల్2-ఎంపురాన్.. తుడరుం.. హృదయపూర్వం చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టారు. ఏడాది చివర్లో ఆయన 'వృషభ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిన ఈ చిత్రం.. అన్ని ప్రధాన భాషలతో పాటే తెలుగులోనూ ఈ రోజే విడుదలైంది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** ఆదిదేవ్ వర్మ (మోహన్ లాల్) పెద్ద బిజినెస్ మ్యాన్. అతడికి తన కొడుకు తేజ్ వర్మ (సమర్జిత్ లంకేష్) అంటే ప్రాణం. కొడుక్కీ తండ్రి అంటే అంతే ఇష్టం. ఐతే ఆదికి తరచుగా కలలో రాజులు.. రాజ్యాలు గుర్తుకొచ్చి మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతుంటాడు. తండ్రి సమస్యను పరిష్కరించడం కోసం తన తండ్రి సొంత ఊరికి వెళ్లిన ఆదికి అక్కడ విచిత్రమైన అనుభవాలు ఎదురవుతాయి. తండ్రి తరహాలో అతనూ మానసిక సమస్యలతో ఇబ్బంది పడతాడు. దంతో ఆదిదేవ్ రంగంలోకి దిగి ఇలా ఎందుకు జరుగుతోందో తెలుసుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ నేపథ్యంలోనే తమ పూర్వ జన్మలకు సంబంధించిన అంశాలు తెలుస్తాయి. ఇంతకీ గత జన్మల్లో ఆదిదేవ్.. తేజ్ జీవితాల్లో ఏం జరిగింది.. వర్తమానంలో తమకు ఎదురైన ఇబ్బందులను ఆ ఇద్దరూ ఎలా అధిగమించారు అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** మోహన్ లాల్ దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ ఉన్న నటుడు. ఆయన ఒక సినిమా చేశాడు అంటే ఆ కథలో ఏదో ప్రత్యేకత ఉంటుందని.. ఆయన పాత్రలోనూ దమ్ము ఉంటుందని నమ్ముతారు. అలా నమ్మి 'వృషభ' థియేటర్లలోకి వచ్చిన ప్రేక్షకులందరికీ ఆ భ్రమలు విడిపోవడానికి ఎంతో సమయం పట్టదు. సాధారణంగా ఒక సినిమా బాలేదు అనే ఫీలింగ్ అని రావడానికి ఓ అరగంట అయినా సమయం పడుతుంది. అలా అర్థం అవుతున్నపుడు తర్వాతైనా బాగుంటుందిలే అనే ఆశతో ముందుకు సాగుతాం. కానీ పట్టుమని పావుగంట కూడా అవ్వకుండానే ఇదేం సినిమారా బాబోయ్ అనిపించి.. మున్ముందు కూడా కూడా ఏం మార్పు ఉండదనే సంకేతాలు ఇచ్చి.. చివరి వరకు కూర్చోవడం సాహసదదదదమే అనిపించడం 'వృషభ'కే చెల్లింది. వేరే ఎవరి సినిమా అయినా ఇలా తయారైతే ఓకే కానీ.. కథల ఎంపికలో గొప్ప అభిరుచి ఉందని గుర్తింపు తెచ్చుకున్న మోహన్ లాల్ నుంచి ఇలాంటి చిత్రం రావడమే ఆశ్చర్యం. 400కు పైగా సినిమాలు చేసిన లాలెట్టన్ కెరీర్లో అట్టడుగున నిలవడానికి అన్ని అర్హతలూ ఉన్న చిత్రంగా 'వృషభ'ను చెప్పొచ్చు అంటేనే ఇది ఏ స్థాయిలో టార్చర్ పెడుతుందో అర్థం చేసుకోవచ్చు.

'వృషభ' అనే పవర్ ఫుల్ టైటిల్ చూసి.. మోహన్ లాల్ రాజు వేషంలో ఉన్న పోస్టర్లు చూసి ఏదో ఊహించుకుని వెళ్లే ప్రేక్షకులకు కొన్ని నిమిషాలకే భ్రమలు విడిపోయేలా చేస్తాడు దర్శకుడు. అసలీ సినిమాలో హీరో మోహన్ లాల్ కాదు. ఎవరో సిమర్జిత్ లంకేష్ అట. అతణ్ని ఎక్కడి నుంచి పట్టుకొచ్చారో ఏమో కానీ.. ముఖంలో ఏ చిన్న హావభావం కూడా పలకని అతనే ఇందులో హీరో. తన బ్యాగ్రౌండ్ ఏంటో కానీ.. ఏకంగా పది మంది దాకా నిర్మాతలు కలిసి ఈ కుర్రాడిని నిలబెట్టడానికి కోట్లు పోసి చేసిన వ్యర్థ ప్రయత్నం.. వృషభ. అసలు ఏం చెప్పి మోహన్ లాల్ ఈ సినిమాను ఒప్పించారో కానీ.. ఈ సినిమా చూసిన ఆయన అభిమానులు మాత్రం లాలెట్టన్ ఎలా దీన్ని ఓకే చేశాడని తల పట్టుకోవడం ఖాయం. ఆరంభ సన్నివేశంలో రాజుగా మోహన్ లాల్ ను చూసి.. ఎగ్జైట్ అయ్యేలోపే తలాతోకా లేకుండా ఆ ఎపిసోడ్ ను ముగించి పెద్ద షాకిస్తాడు దర్శకుడు. ఆ తర్వాత కథ వర్తమానంలోకి వస్తుంది. అక్కడ లాల్ కొడుకుగా లంకేష్ విశ్వరూపం మొదలవుతుంది. సన్నివేశమేంటో తెలియకుండా అతడి ఎక్స్ప్రెషన్ చూసి.. అది అతను ఏ రసం పలికిస్తున్నాడో చెప్పగలిగిన వాళ్లకు అవార్డులివ్వొచ్చు. ఓపక్క తండ్రీ కొడుకుల ఎమోషన్.. ఇంకోపక్క హీరో హీరోయిన్ల రొమాన్స్ అంటూ ప్రథమార్ధంలో ఏవేవో సీన్లు పేర్చారు. ఏవీ కనీస స్థాయిలో కూడా ప్రభావం చూపలేదు. అప్పుడే పరిచయం అయిన హీరోతో హీరోయిన్ క్యాజువల్ గా మాట్లాడుతూ.. అతడి నుదుటిన ముద్దు పెట్టి డ్యూయెట్ వేసుకోవడం చూసి కళ్లు బైర్లు కమ్ముతాయి.

'వృషభ'లో ఏ క్యారెక్టర్ ఎందుకొస్తుందో.. ఏం మాట్లాడుతుందో.. ఏ ఎపిసోడ్ ఎందుకు పెట్టారో అర్థం చేసుకోవడమే పెద్ద పజిల్. తొలి పది నిమిషాల రాజుల ఎపిసోడ్ కు కొనసాగింపుగా ద్వితీయార్ధంలో మళ్లీ ఒకపెద్ద ఎపిసోడ్ పెట్టారు. అది మొదలైన దగ్గర్నుంచి 'వృషభ' టార్చర్ పతాక స్థాయికి చేరుకుంటుంది. అసలు ఆ ఎపిసోడ్ మొత్తం నుంచి ఏం చెప్పదలుచుకున్నారో అర్థం కాదు. అర్థం పర్థం లేని సన్నివేశాలు.. బుర్ర చించుకున్నా బోధపడని కాని డైలాగులు.. ఇలా ఫ్లాష్ బ్యాక్ మొత్తం ప్రేక్షకులకు నరకం చూపిస్తుంది. ఆ తర్వాత వచ్చే క్లైమాక్స్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. తెర మీద మోహన్ లాల్ ఉండగా.. కొన్ని నిమిషాలు కూడా భరించలేనట్లుగా సన్నివేశాలు సాగుతాయంటే 'వృషభ' ఎంత పేలవమైన సినిమానో అర్థం చేసుకోవచ్చు.

**నటీనటులు:** మోహన్ లాల్ కెరీర్లో ఫ్లాపులు లేవని కాదు. కానీ ఆ ఫ్లాప్ సినిమాల్లో కూడా ఆయన పెర్ఫామెన్స్ గురించి వంకలు పెట్టడానికి అవకాశముండదు. కానీ 'వృషభ' మాత్రం అందుకు మినహాయింపు. లాలెట్టన్ పెర్ఫామెన్స్ సైతం ప్రేక్షకులను ఎంగేజ్ చేయదు. ఆయన చాలా అన్యమనస్కంగా ఈ సినిమా చేశాడని చాలా చోట్ల తెలుస్తూనే ఉంటుంది. పతాక సన్నివేశంలో ఒక్క చోట మాత్రమే లాల్ ముద్ర కనిపిస్తుంది. ఇక సమర్జిత్ లంకేష్ గురించి ఏం చెప్పాలి? కనీస స్థాయిలో కూడా హావభావాలు పలికించలేకపోయాడు. కొన్ని చోట్ల సన్నివేశంతో సంబంధం లేకుండా ఎక్స్‌ప్రెషన్లు ఇచ్చాడు. 'ఓయ్' చిత్రంతో ఆకట్టుకున్న నయన్ సారిక ఇందులో క్లూ లెస్ గా కనిపించింది. మోహన్ లాల్ కు జోడీగా నటించిన రాగిణి ద్వివేది నటన కూడా పేలవం. అజయ్.. ఆలీ.. కిషోర్.. వినయ్ వర్మ.. ఇలా పేరున్న ఆర్టిస్టులు చాలామంది ఉన్నా.. ఎవ్వరికీ సరైన పాత్ర లేదు. వాళ్ల పెర్ఫామెన్స్ గురించి చెప్పడానికి ఏమీ లేదు.

**సాంకేతిక వర్గం:** సినిమా ఎలా ఉన్నా సామ్ సీఎస్ నేపథ్య సంగీతం మాత్రం ఓకే అనిపిస్తుంది. ఇందులో తన ప్రత్యేకతను అతను చాటుకున్నాడు. ఆంటోనీ శాంసన్ ఛాయగ్రహణం పర్వాలేదు. నిర్మాణ విలువల విషయంలో ఏమీ ఢోకా లేదు. బాగానే ఖర్చు పెట్టారు. కానీ ఆ ఖర్చును దర్శకుడు నందకిషోర్ ఏమాత్రం ఉపయోగించుకోలేకపోయాడు. తలా తోకా లేని కథ రాసి.. దానికి గజిబిజి స్క్రీన్ ప్లేను జోడించి.. ఏమాత్రం ఆసక్తి రేకెత్తించని సన్నివేశాలతో ప్రేక్షకులను టార్చర్ పెట్టాడు నందకిషోర్.

# నాగ చైతన్య కోసం సితార పెద్ద సెటప్..!



సితార ఎంటర్టైన్మెంట్స్ టాలీవుడ్ లో ప్రస్తుతం స్మాల్, మీడియం నుంచి భారీ బడ్జెట్ సినిమాలు చేస్తున్న నిర్మాణ సంస్థ. సూర్యదేవర నాగ వంశీ ఈ బ్యానర్ లో వరుస సినిమాలు నిర్మిస్తున్నారు. ఐతే ఈ బ్యానర్ లో మొదటి సినిమాగా వచ్చింది శైలజా రెడ్డి అల్లుడు. నాగ చైతన్య తోనే ఈ బ్యానర్ మొదలైంది. ఆ తర్వాత సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తూ ఆడియన్స్ ని అలరిస్తుంది. 2018లో నాగ చైతన్యతో శైలజా రెడ్డి అల్లుడు చేసిన సితార నాగ వంశీ ఈ ఏడేళ్లలో ఎన్నో సినిమాలు చేశారు.ఐతే మళ్లీ నాగ చైతన్యతో చేసే అవకాశం రాలేదు. నాగ చైతన్య కూడా తనతో బ్యానర్ మొదలు పెట్టి మరో సినిమా చేయట్లేదని నాగ వంశీని అడుగుతున్నాడట. ఐతే ఆ విషయాన్నే రీసెంట్ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు నాగ వంశీ. నాగ చైతన్య కోసం ఒక భారీ ప్లాన్ ఉందని అంటున్నారు నాగ వంశీ. నాగ చైతన్య 25వ సినిమా కోసం పెద్ద సెటప్ రెడీ చేస్తున్నామని అన్నారు.కుదిరితే 25వ సినిమా లేదంటే ఎప్పుడైనా సరే నాగ చైతన్యతో సినిమా మాత్రం వేరే లెవెల్ లో ఉంటుందని అంటున్నారు నాగ వంశీ. ఎందుకంటే తమ తొలి సినిమా హీరో కాబట్టి కచ్చితంగా అతని మీద స్పెషల్ ఇంట్రెస్ట్ ఉంటుంది. నాగ చైతన్య కూడా తండేల్ తర్వాత కెరీర్ మీద మరింత ఫోకస్ తో సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం కార్తీక్ దండుతో సినిమా చేస్తున్న చైతన్య నెక్స్ట్ సితార తో దాదాపు కన్ ఫర్మ్ అయినట్టే అని తెలుస్తుంది.ఐతే సితార బ్యానర్ లో ఈసారి నాగ చైతన్య చేసే సినిమాకు డైరెక్టర్ ఎవరన్నది తెలియాల్సి ఉంది. పెద్ద సెటప్ అంటూ నాగ వంశీ చెప్పారు కాబట్టి కచ్చితంగా ఒక క్రేజీ కాంబినేషన్ ను సెట్ చేసే ప్లానింగ్ ఉందని అర్థమవుతుంది. ప్రస్తుతం అక్కినేని అఖిల్ తో సితార, అన్నపూర్ణ బ్యానర్లు కలిపి లెనిన్ సినిమా చేస్తున్నారు. నాగ చైతన్య సినిమా గురించి నాగ వంశీ చేసిన ఈ కామెంట్స్ అక్కినేని ఫ్యాన్స్ ని ఖుషి చేస్తున్నాయి. ఆల్రెడీ తనకు ఎలాంటి కథలు సెట్ అవుతాయో అవే చేస్తున్నాడు నాగ చైతన్య. లవర్ బోయ్ ఇమేజ్ తో డిఫరెంట్ సినిమాలు చేస్తున్న నాగ చైతన్య విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు డైరెక్షన్ లో వస్తున్న సినిమాతో థ్రిల్లర్ అటెంప్ట్ చేస్తున్నాడు. ఇక ఆ సినిమా తర్వాత తన మైల్ స్టోన్ మూవీ 25వ ప్రాజెక్ట్ ని భారీగా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. మరి అది ఏ కాంబినేషన్ లో వస్తుంది అన్నది చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM